ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

శుక్రవారం 13, అక్టోబర్ 2023 16 పేజీలు


ఖమ్మంలో కారు పార్టీకి కలిసిరానున్న అభివృద్ధి

నాలుగేళ్ల కాలంలో రూ.3వేల కోట్ల పనులు

ప్రత్యర్థులు సైతం అంగీకరించేలా ప్రగతి పరుగులు





చేసిన పనులే..

# శ్రీ రామ రక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం


రాజకీయాల మాట ఎలా ఉన్నా ఖమ్మం నియోజకవర్గ ప్రగతిపై అన్ని వర్గాల ప్రజల నోటా ఏకాభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రత్యర్థులు సైతం కాదనలేని స్థితిలో నాలుగేళ్ల స్వల్ప వ్యవధిలో ఖమ్మం రూపురేఖలే మారిపోయాయి. మురుగు కాలువలతో ముక్కు పుటలదిరే ప్రాంతాలు పచ్చని పార్కుతో కళకళలాడుతుండడం నగర నుదిటి రాత మారిందనడానికి ప్రత్యక్ష నిదర్శనాలవుతున్నాయి. రహదారులు.. పార్కులు.. ట్యాంక్‌బండ్‌లు.. క్రీడా ప్రాంగణాలు వెరసి ఖమ్మం కీర్తిని తెలంగాణ పటంలో ప్రముఖ స్థానంలో నిలబెట్టాయి. రూ.3వేల కోట్లకుపైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులే ప్రస్తుతం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు శ్రీరామ రక్షగా మారబోతున్నాయి.

2వ పేజీలో...

పెత్తందారుకే

# పెద్దపీట

2వ పేజీలో...



కటింగ్ పెట్టిన ఒక రైతు రశీదు

పామాయిల్ రైతు గుండె కోత

పేట యూనిట్‌లో తూకాల గోల

అధికారుల నిఘా అవసరమంటున్న బాధితులు

విచారణ కోరుతున్న రైతునాయకులు పుల్లయ్య

ఆరోపణలు నిజం కాదంటున్న ప్రొడక్షన్ మేనేజర్




2వ పేజీలో...

పులి బయటకు వస్తే బంధించేందుకు

# సిద్ధంగా ఉన్నాం

బంధుల పేరుతో ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

టీఆర్ఎస్‌కు ఓటు ఎందుకెయ్యాలని నిలదీయాలని ప్రజలను కోరిన భట్టి విక్రమార్క



9వ పేజీలో...

## నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు

2లో..






వెయ్..

# విజిలెయ్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఎన్నికలలో అక్రమాలు.. ప్రలోభాలు.. విద్వేష పూరిత ప్రసంగాలను నిఘా నేత్రం వెంటాడబోతోంది. ఎలక్షన్ కమిషన్ తెచ్చిన సి-విజిల్ యాప్ వినియోగం పెరుగుతుండం అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ఒక్క ఫొటోతో యావత్ ఎలక్షన్ కమిషన్ స్పందించేలా ఏర్పాటు చేసిన ఈ యాప్‌పై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మందికి తగ్గకుండా యువతను ఎంపిక చేసి ఈ యాప్‌ను వినియోగించేలా కృషి చేస్తున్నారు. దీంతో గల్లీలో జరిగిన అక్రమాలు సైతం క్షణాల్లో ఢిల్లీ వరకూ చేరబోతున్నాయి. గత ఎన్నికల కన్నా ఈ ఎన్నికలలో ఈ యాప్ వినియోగం పెరుగుతుండటం రాజకీయ పార్టీలకు మింగుడు పడని వ్యవహారంగా మారింది.

ప్రజల చేతికి బ్రహ్మాస్త్రం సి విజిల్ యాప్‌పై పెరుగుతున్న అవగాహన

ప్రతీ పోలింగ్ బూత్‌లో 50 మంది యువకుల ఎంపిక

అభ్యర్థుల ప్రలోభాలపై పెరుగుతున్న నిఘా

# చేసిన పనులే శ్రీరామ రక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

మూడవ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న ఖమ్మం కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది పదేళ్ళు గడిచిపోయింది. మున్సిపాలిటీగా ఉన్నంతకాలం పన్నులతోనే సరిపెట్టుకున్న నగరం కార్పొరేషన్ అయ్యాక అభివృద్ధిలో అడుగులు వేయడం ఆరంభించింది. ఖమ్మం కార్పొరేషన్‌కు ప్రతి ఏటా ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయిస్తూ రాగా ఆ నిధులు సైతం అడపాదడపా అభివృద్ధి పనులకే సరిపోయాయి. కాగా స్థానిక శాసనసభ్యులుగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్‌కు మంత్రివర్గంలో చోటు లభించడం ప్రధానంగా కలిసొచ్చే అంశంగా మారిపోయింది. గతంలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రివర్గంలో చోటు లభించకపోవడంతో గతంలో అభివృద్ధి సత్తుపల్లి, పాలేరు వంటి ప్రాంతాలకే పరిమితమైందన్న విమర్శలు సైతం ఉన్నాయి. కాగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టిందే తడువుగా మంత్రిగా ఆయన ఇంట గెలిచి రచ్చ గెలిచే పనిలో పడ్డారు. ఖమ్మం నియోజకవర్గానికే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిన ఆయన ప్రభుత్వపరంగా చేపట్టే ప్రతీ పథకాన్ని ఖమ్మంకు తీసుకురాగలిగారు. ప్రధానంగా ఖమ్మం నగర అభివృద్ధిపై ముందుగా ప్రణాళికలు రూపొందించుకున్న ఆయన అందుకు సంబంధించిన నిధులు రాబట్టగలగడంలో సఫలీకృతులయ్యారు. ఖమ్మంలో ఐటి హబ్ నుండి నూతన బస్టాండ్, రహదారులు, సెంట్రల్ లైటింగ్ వంటి పనులు తొలుత పూర్తి చేసిన పువ్వాడ తదనంతరం మురికివాడలపై దృష్టి సారించారు. ముఖ్యంగా రూ. 255 కోట్ల వ్యయంతో చేపట్టిన గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనుల ద్వారా ఆ ప్రాంత రూపురేఖలనే మార్చగలిగారు. గోళ్ళపాడు ఛానల్ ప్రాంతంలో ఏకంగా ఆరు పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా మురికివాడలకు పచ్చందాలను అద్ద గలిగారు. మరోవైపు రూ. 50 కోట్లతో చేపట్టిన లకారం ట్యాంక్‌బండ్ నిర్మాణం ప్రస్తుతం ఖమ్మం నగరానికే ప్రత్యేక టూరిజం స్పాట్‌గా నిలిచిపోయింది.

**నగరం నాలుగు చెరగులా...**

పదేళ్ళ క్రితం ఖమ్మం నగరానికి మయూరిసెంటర్, జడ్పీ సెంటర్ ప్రధాన ప్రాంతాలుగా ఉండగా ప్రస్తుతం నగరం నాలుగు చెరగులా ప్రగతి ఫలాలు కనిపిస్తున్నాయి. నూతన బస్టాండ్‌తో ఖమ్మం బైపాస్ రోడ్డుకు మహార్ధశ పట్టగా, లకారం ట్యాంక్‌బండ్,గోళ్ళపాడు ఛానల్ పార్కులు, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, ఎన్‌ఎస్‌పి కాలువలపై వాక్‌వేలు, మూడు ప్రాంతాల్లో వీధి వర్తకుల మార్కెట్లు ఇలా అభివృద్ధి అన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ వచ్చింది. ప్రధానంగా గట్టయ్య సెంటర్‌లో రూ. 21 కోట్లతో నిర్మించిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ భవనం ఖమ్మం ప్రగతికి సూచికగా మారిఒది. రూ. 347 కోట్ల ఖర్చుతో ఖమ్మం నలుమూలలా నిర్మించిన రహదారులు నగర అభివృద్ధికి మరింత దోహదపడ్డాయి. అభివృద్ధి పనులకు పరిమితం కాకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తీసుకున్న చర్యలు, విద్య, వైద్యం తదితర సదుపాయాల కల్పనలోనూ ఖమ్మం నియోజకవర్గం రాష్ట్రంలోనే తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంది.

**ఎన్నికల వేళ అభివృద్ధే ఎజెండా :**

గత ఐదేళ్ళ కాలంలో జరిగిన ఖమ్మం అభివృద్ధిని ఎవరూ కొట్టివేయలేని పరిస్థితులు. ఈ ఎన్నికల్లో మంత్రి అజయ్‌కుమార్ అభివద్ధే అజెండాగా ప్రజల్లోకి వెళుతున్నారు. అభవృద్ధి పరంగా ఎంతో కొంత మేలు జరిగిందని ప్రత్యర్ధులు సైతం అంగీకరిస్తున్న నేపథ్యంలో ఆయనపై పోటీకి నేతలు కాస్త వెనక్కు తగ్గుతున్న సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఆరోపణలకు, విమర్శలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అతీతులేమీ కానప్పటికీ అభివృద్ధి పరంగా మాత్రం ఆయన చేపట్టిన పనులే ఇప్పుడు ఆయనకు శ్రీరామరక్షగా మారయనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు.

# పులి బయటకు వస్తే బంధించేందుకు సిద్ధంగా ఉన్నాం

**మధిర, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

పులి బయటికి వస్తుందని బీఆర్ఎస్ మంత్రులు ప్రచారం చేస్తున్నారని, ఆ పులిను బంధించి రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులను ఎలా కాపాడాలో మాకు తెలుసునని సీఎల్పి నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలి అంటూ నిలదీయాలని అంటున్నారని, అసలు టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో కేటాయింపులు చేసిన రూ. 17,400 కోట్ల దళితుల సొమ్మును దళిత బంధు క్రింద పంచనందుకా, అసలు బడ్జెట్ లోనే ప్రస్తావన లేని బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల పేరుతో కాగితాలు పంచుతూ ప్రజలను మోసం చేస్తున్నందుకా అని తీవ్ర స్థాయిలో ఘాటుగా విమర్శించారు. రైతు ఋణమాఫీ పేరుతో హామి ఇచ్చిన నాలుగేళ్ళ తరువాత బ్యాంకుల్లో జమ చేస్తామన్న మొత్తాలు నేటికీ పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో జమ కాలేదని, కానీ ప్రభుత్వం మాత్రం రైతులకు ఋణమాఫీ చేశామంటూ మెస్సేజ్‌లు పంపిస్తుందని భట్టి విమర్శించారు. పదేళ్ళ కాలంలో రాష్ట్రంలో అరకొర పథకాలను అమలుచేస్తూ మరో మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి అమలుచేశారన్నారు. దళితులను మోసం చేసినందుకు అధికారులు ఎక్కడ కనిపించినా నిలదీయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఇలాంటి మోస పూరితమైన ప్రభుత్వాన్నికి ప్రజలు నమ్మరని, ఇలాంటి వారిపై వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని భట్టి ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చే గ్యారంటీ కార్డును జాగ్రత్తగా దాచి పెట్టుకోవాలని, అధికారుల చుట్టూ ఏ నాయకుడి చుట్టూ తిరగనవసరం లేదని, కుల, మత, పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే. పథకాలను అమలుచేస్తామని భట్టి విక్రమార్క అన్నారు.

# వెయ్..విజిలెయ్

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుం డా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దుష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు, వీడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు.

ప్రజలు తమ దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటే గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అయితే మీ ఫోన్‌లో స్పీడ్ ఎక్కువగా ఉండే ఇంటర్నెట్ కనెక్షన్, జిపిఎస్ యాక్సెస్ తప్పనిసరి. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ జెల్లీబీన్ కంటే ఎక్కువగానే ఉండాలి. అన్ని స్మార్ట్ ఫోన్లకు ఈ యాప్ సపోర్ట్ చేస్తుంది. ఎన్నికల్లో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే రహస్యంగా ఫొటోలు తీయాలి. వాటిని సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు తెలపాలి. రెండు నిముషాల నిడివిగల వీడియో కూడా అప్‌లోడ్ చేయొచ్చు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా మీరు కంప్లైంట్ చేయొచ్చు. అంతేకాదు.. ఎవరైనా సభలు, సమావేశాల్లో విద్వేషపూరితంగా కామెంట్లు చేసినా ఫిర్యాదు ఇవ్వొచ్చు.

మీరు పంపిన ఫొటోలు, వీడియోలు నేరుగా భారత, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వెళ్తాయి. జీపీఎస్ ట్రాక్ చేసి లొకేషన్ మ్యాప్ చేస్తారు. అక్కడ్నుంచి సమీపంలో ఉన్న డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తాయి. వాటిని మీ లొకేషన్‌కు దగ్గర్లో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులకు పంపిస్తారు. వెంటనే స్పెషల్ పార్టీ రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటాయి. ఇప్పటి వరకు కొన్ని ఫిర్యాదులపై ఇలాగే చర్యలు తీసుకున్నారు. ఇదంతా కొన్ని నిమిషాల్లోనే జరిగిపోతుంది. మీరు కంప్లైంట్ ఇచ్చినప్పుడు మీకు యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా మీ కంప్లైంట్ స్టేటస్ తెలుసుకోవచ్చు. కంప్లైంట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి.

ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా మీకు ఫీడ్ బ్యాక్ వస్తుంది. బాధ్యతగల పౌరులు ఈ యాప్‌ను ఉపయోగించుకుంటే ఎన్నికల్లోత నాయకుల అక్రమాలకు అడ్డుకట్ట పడ్డట్టే. కాబట్టి బాధ్యత గల పౌరులుగా మీరు కూడా ఎన్నికల్లో అక్రమాలపై కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సంబంధిత అధికారలు తెలుపుతున్నారు. ఈ యాప్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్మూలించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.

**వాటర్ ఫాల్స్ కాదు సుమా**



వాటర్ ఫాల్స్ కాదు సుమా..మిషన్ భగీరథ లీకేజీ వాటర్. ఇల్లందు పట్టణంలోని బగ్గవాగు పై గల మిషన్ భగీరథ పైప్లైన్ కు సంబంధించిన నీరు ఇలా వాటర్ ఫౌంటైన్ ను తలపిస్తుంది. నీరంతా వృధాగా పోతున్నప్పటికి పాట్టించుకునే నాథుడే లేడు.

# పెత్తందారుకే పెద్దపీట

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో రైతు శ్రమకు నిలువుకోత పెడుతున్నారు. వారి కష్టానికి కనీస గౌరవమర్యాదలు లేకుండా చేస్తున్నారు. పామాయిల్ గెలలను ఫ్యాక్టరీకి సరఫరా చేసే సమయంలో అడ్డగోలుగా తరుగు తీసేస్తున్నారు. ఉదహంణకు ఏదైనా ఒక రైతు 5టన్నుల ఫ్రూట్ పంపితే దాన్లో 50నుంచి70 కిలోల దాకా డిడక్షన్స్ పెట్టేస్తున్నారు. చాలా కాలంగా రైతాంగం గగ్గోలు పెడుతున్నా, ఇక్కడ సమాధానం చెప్పే దిక్కులేదు. పబ్లిక్ సెక్టార్ లో జవాబుదారీతనముంటుందని ఆశిస్తుంటే.,వీళ్ళకన్నా ప్రైవేటు సెక్టారే నయమనిపిం చేలా ఉందని చాలామంది రైతాంగం నొసలు చిట్లిస్తున్నారు. ఈ అంశంపై ప్రభాతవార్త పరిశీలనాత్మక కథనం ఇలా ఉంది.

**కోతలు తప్పుకాదు కానీ..ప్రమాణమేమి ?**

రైతుల ఎఫ్ఎఫ్‌బిని తెచ్చింది తెచ్చినట్లు ఏ ఫ్యాక్టరీలు కూడా యదావిధిగా ఆమోదించవు. అలా అంగీకరించాలని డిమాండ్ చేయడం దౌర్జన్యం కూడాను. అందులో కుళ్ళినవో-పక్వానికి రానివో-లేదా నిబంధనలకు విరుద్ధమైన కాడలో-ఇలా ఉత్పత్తిలో లోపాలుంటాయి. కాబట్టి ఇలాంటి సరుకు ఏదైనా ఉంటే ఖచ్చితంగా అందులోనుంచి తరుగుని తీసిపారేయాల్సిందే. కానీ ఆ డిడక్షన్ ప్రక్రియకు ఒక ప్రమాణం ఉండాలి. ఫలానా రైతు ట్రక్కులో ఇదిగో ఇంత సరుకు పనికిరానిదిగా ఉన్నదని నిర్ధారించాలి. దాన్ని తిరిగి అదే వాహనంలో వెనక్కి పంపాలి. అశ్వారావుపేట యూనిట్ నిర్వాహకులు ఈ విషయంలో ఇలాంటి నిబంధనలు పాటించడంలేదు. కంటిచూపుతో తరుగులు నిర్ధారిస్తున్నారు. గెలల కాడలు పొడవుగా ఉన్నాయనే మిషతో కోతలు పెడుతున్నారు. ఇదెలా ప్రమాణమవుతుంది. ఫలానా వారు తెచ్చిన సరుకులో ఇన్ని గెలలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.,ఆధారంతో తిరిగి రైతుకు అప్పగించాలి. అలా చేయడంలేదు. ఇలా కానప్పుడు అందులోని తరుగు ఖచ్చితంగా ఇన్ని కిలోలే ఉన్నాయని, కంటిచూపుతో ఎలా నిర్ధారించగలరు. ఇది నిజమైనా కూడా అందుకు ఆధార ం ఉండదుకదా. కాబట్టి ఈ కోతలకు శాస్త్రీయత లేనప్పుడు కొన్ని సందర్భాల్లో రైతుకు-మరికొన్ని సార్లు ఫ్యాక్టరీకి కూడా నష్టంవాటిల్లుతుంది. ఈ డిడక్షన్స్ విషయంలో ఫెడరేషన్ కి ఇదిమిద్ధమైన విధానం లేదని దీన్నిబట్టి తెలుస్తున్నది. "ఉజ్జాయింపు కటింగ్‌లు" ఆమోదయోగ్యమేనా అనేది వారు ఆలోచించుకోవాలి. సరే ఈ విధానం తప్ప మరో మార్గంలేదనే అనుకుందాం. రైతులందరి ట్రక్కులనుంచి కోతలు పెట్టాలి. కానీ ఇక్కడ అలాలేదు. నోరుండి కాస్త పలుకుబడి గల రైతుల జోలికి మాత్రం వెళ్ళడం లేదనే ఆరోపణలున్నాయి. చాలామంది పెద్దమనుషుల నెలవారీ డాటా తీసి తరచి చూస్తే ఫెడరేషన్ గుట్టు బయటపడుతుంది. దీనికి ప్రత్యేకంగా ఆధారాలు ఎక్కడినుంచో తేవక్కర్లేదు. వారి కంప్యూటర్లలోనే నిక్షిప్తమై ఉంటాయి. కాబట్టి ఇక్కడ పెత్తందారులకే పెద్దపీట అన్న శీర్షిక పెట్టాల్సి వచ్చింది.

**తూనికలు కొలతల శాఖ కన్నేయాలి :**

ఒక రైతు ఎఫ్ఎఫ్‌బి రశీదులో 5వేల450 కిలోల సరుకుని సరఫరా చేస్తే దాన్లోనుంచి 50 కిలోల తరుగుని ఉజ్జాయింపుగా తీశారు. దీనికి శాస్త్రీయత లేదు. ఈ రైతు ట్రక్కులో ఇంకా ఎక్కువే వేస్ట్ ఉండవచ్చు. లేదా తక్కువైనా కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ రశీదులో ఖచ్చితంగా 50కిలోలే ఏ ప్రమాణంతో తీశారు. తూనికలు కొలతల విభాగం దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందా లేదా. ఇలాంటి తూకాలకు ఒక క్రమపద్ధతిని రూపొందించాలా వద్దా..అనేది అందరూ ఆలోచించాలి. అసలు మాకు వెయిట్అండ్‌మెజర్స్ శాఖతో పనేలేదని ఫెడరేషన్‌లోని ఒక కీలక అధికారి వ్యాఖ్యానించారు.

**విచారణ జరపాలి : రైతు నాయకులు పుల్లయ్య**

ఈ అసమానతలపై తక్షణం ఉన్నతస్థాయి విచారణ జరపాలని రైతుసంఘ ప్రముఖులు కొక్కెరగడ్డ పుల్లయ్య డిమాండ్ చేశారు. ఇలా ఓ పద్ధతీ పాడూ లేకుండా తీసివేతలు సరికాదని, ఈవిధంగా జమ కాబడిన అదనపు ఎఫ్ఎఫ్‌బి ఏ ఖాతాలోకి వెళుతున్నదో నిగ్గు తేల్చాలని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

**అక్రమానికి తావులేదు : ప్రొడక్షన్ మేనేజర్ నాగబాబు**

దీనిపై అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ మేనేజర్ నాగబాబు మాట్లాడుతూ.,గెలల కాడలు నిర్ణీత కొలతలకు మించి ఉన్నప్పుడు అది ప్రాసెసింగ్ మీద ప్రభావం చూపుతుందని, కాబట్టి తప్పడంలేదన్నారు. ఇలా చేయడం వల్ల పెద్దఎత్తున అదనపు ఫ్రూట్ (లెక్కల్లోకి రాని ఈ అనామత్ సరుకు) జమ అవుతుందని ఆరోపించడం నిజం కాదని, మహా అయితే రోజుకో టన్ను వచ్చినా అదంతా గానుగలోకే పోతుందని, దీన్ని మిగులు ్చకుని ప్రత్యేకంగా ప్రాసెస్ చేయడం సాధ్యంకాదు కదా అని ఆయన అన్నారు. ఈ అదనపు ఎఫ్ఎఫ్‌బి కూడా రికవరీలో కలిసి అదంతా రైతుల వైయక్తిక ప్రయోజనాల్లోకి వెళుతుందని వివరించారు. కొందరు పెద్దమనుషుల ట్రక్కులను ఈ తరుగునుంచి మినహాయించి వాళ్ళకి రెడ్‌కార్పెట్ వేస్తున్నారట కదా అనే ప్రశ్నకు మాత్రం ఆయననుంచి ఖచ్చితమైన వివరం రాలేదు. ఎందుకంటే అవి ఇందాక చెప్పినట్లు ఆ ఆధారాలు వారి కంప్యూటర్లలోనే ఉంటాయి కాబట్టేమో.

# సత్తుపల్లిని జిల్లా చేస్తాం -రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ

### రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### పాదయాత్ర ముగింపులో పొంగులేటి

సత్తుపల్లి, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):

సత్తుపల్లిని జిల్లా చేయాలని గతంలో టీఆర్ఎస్ పార్టీ మినహా అన్ని పార్టీలు , స్వచ్ఛంధ సంస్థలు కలిసి నిరాహార దీక్షలు చేపట్టారని, అయినప్పటికీ టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సత్తుపల్లిని జిల్లా చేసి

తీరుతామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార ఎన్నికల కో కన్వీనర్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. నియోకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ గత ఎనిమిది రోజులుగా నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్ర ముగింపు రోజైన గురువారం సత్తుపల్లికి చేరుకుంది. బస్టాండ్ రింగ్ సె ంటర్‌లో జరిగిన ముగింపు సభలో పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పై విధంగా హామీ ఇచ్చారు . రాజకీయ, భౌగోళిక ఆంధ్రా సరిహద్దు నియోజకవర్గమైన సత్తుపల్లి అన్ని రంగాల్లో అ భివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజల కోరిక మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సత్తుపల్లిని జిల్లా చేసి తీరుతామని పొంగులేటి అన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి ఈ ఎన్నికలలో కని, విని ఎరుగని మెజార్టీతో గెలిచి తీరుతానని పొంగులేటి జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం తథ్యమని, డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 15 రోజుల నుండి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎస్సీలకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు,



మహిళలకు గృహలక్ష్మీ పధకాలు గత 15రోజుల నుండి ఇస్తామని ఎర చూపుతూ ఎన్నికల కోడ్‌తో ఈ పథకాలు నిలుపుదల చేశారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి కూడా ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారని, ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఒక దఫా రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ. 15 వేలు రైతు బంధు, ప్రతి రైతు కూలీకి ఏడాదికి రూ.12 వేలు, ఉచితంగా పేద వాడి వైద్యానికి రూ 10 లక్షలు, రూ. 2 లక్షలు ఉద్యోగాలు తదితరవి ఏర్పాటు చేస్తామని, 50 రోజుల్లో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని,సింగరేణి ప్రభావంతో ఇబ్బంది పడుతున్న స్థానికులకు, దెబ్బతిన్న ఇళ్లన్నింటికీ ఇల్లు నిర్మించి ఇస్తామని ఈ సందర్భంగా పొంగులేటి వారికి హామీ ఇచ్చారు . యాదవులకు ప్రభుత్వం రూ. 43 డీడీలు కడితే 21 చాలీలు ఇస్తామని, ఏడాది గడిచినా వారికి గొర్రెలు, బర్రెల ఊసే లేదని, ఇలా అన్ని కులాలను, మతాలను మాయ మాటలతో టీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి సత్తుపల్లి నుండే నాంది పలుకుదామని డిసిసిబి మాజీ అధ్యక్షులు, మ్యాన్ ఫెస్టో కమిటీ మెంబర్ మువ్వా విజయ్ బాబు అన్నారు. ప్రభుత్వం జీవోల పేరుతో ఇష్టారాజ్యంగా పలు రకాల జీవోలు ఇస్తుందని, ఈ జీవోల వల్ల ప్రజలను మోసం చేయడం తప్ప ఈ విధమైన ఉపయోగం లేదని మువ్వా ఆరోపించారు. నియోజకవర్గంలో 5 మండలాల్లో తాను పాద యాత్ర ద్వారా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి కరెంటు కోత, నిరుద్యోగ సమస్య, పారిశుధ్య సమస్య, తదితర సమస్యలు ప్రజల నుండి తెలుసుకున్నాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని కొండూరు సుధాకర్ అన్నారు. ఈ కార్యమ్రంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మావతి జ్యోతి, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమ రవాణాదారుడి నుంచి 10కేజీల గంజాయి పట్టివేత



నేలకొండపల్లి, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి గ్రామం నందు బుధవారం పుష్కర్ అనే వ్యక్తి నుంచి ఎక్సైజ్ పోలీసులు 10కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన పుష్కర్ అనే వ్యక్తి నేలకొండపల్లి మీదుగా హైదరాబాద్‌కు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నాడనే సమాచారం మేరకు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన పుష్కర్ నుంచి దాదాపు రూ.3లక్షలు విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు.

### యువకుని హత్య

ఖమ్మం రూరల్, అక్టోబర్ 12, (ప్రభాతవార్త



ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద వెంకటగిరి గ్రామానికి చెందిన యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో అతని సోదరుడు, తండ్రి హత్య చేసినట్టు అతని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద వెంకటగిరి గ్రామానికి చెందిన కాలపొంగు రామారావు, గంగమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు రాజేష్ (27), నవీన్. రాజేష్ సుతారి పని చేస్తుంటాడు. నవీన్ పేయింటింగ్ పనికి వెళ్లేవాడు. వీరు తరుచూ మద్యం సేవించి గొడవ పడేవారు. ఇటీవల గంగమ్మ ఇంటికి బేస్‌మెంట్ కట్టినందుకు గాను చిన్నకుమారుడు నవీన్‌కు 50వేల రూపాయలు ఇచ్చారు. దీంతో తనకు కూడా డబ్బులు కావాలంటూ రాజేష్ తరుచూ మద్యం తాగి తల్లిదండ్రులపై ఘర్షణకు దిగేవాడు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రాజేష్ తల్లిదండ్రుల ఇంటిపైకి ఘర్షణకు వచ్చి తండ్రిపై దాడి చేయబోగా అతని తమ్ముడు నవీన్ అడ్డుకుని మద్యం బాటిల్‌తో మెడపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన రాజేష్ చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందాడు. అతని తల్లి గంగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

### పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడివో



కామేపల్లి, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):

అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సంసిద్ధంగా ఉంచాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె.విజయ భాస్కర్‌రెడ్డి కోరారు. గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం సందర్శించి పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు.పాఠశాలలో మరుగు దొడ్లను ర్యాంపులను, మంచినీటి సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి, జె.దేవాసింగ్, పంచాయితీ సెక్రటరీ మాలోత్ రాజ్‌కుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ముగింపు పలకాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ముగింపు పలకాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, యాదాద్రి భువనగిరిజిల్లా బిజెపి ఎన్నికల ఇంచార్జ్ సోమ వీర రాజు, జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శ్యామ్‌సుందర్‌రావులు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జేయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనను అంతం చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అన్నారు. కుటుంబ రాజకీయాలకు, మతతత్వ పార్టీలకు వ్యతిరేకించిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని అన్నారు. రైతులకు రూ.6వేలు, రూ.2వేల ఎరువుల సబ్సిడీ, సోలార్, రైతులకు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫారాలను రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 42 సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రూ.42 లకు కిలో బియ్యాన్ని కొని రాష్ట్రంలో బిజెపి ఉచితంగా బియ్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, క్లాస్ రూమ్స్ క్లీనింగ్, పుస్తకాలు, దుస్తులు, ఇతర సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎయిమ్స్, మెడికల్ కాలేజీలను, నేషనల్ హైవే రోడ్లను, 14-15 కింద 40నుంచి 60లక్షల నిధులను, అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో అమలు పరుస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అవినీతి పాలనకు అంతమొందించాలని అన్నారు. కుటుంపడిన కుటుంబ పాలనను పూలదోయాలని అన్నారు. బిజెపి ప్రతీ కార్యకర్త సైనికుల వలె పనిచేసి రాష్ట్రంలో బిజెపి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ గౌడ్, సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కుప్పకొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు పెండెం నరసింహులు, శ్రీనివాస్, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

### పండగ పూట కూడా పస్తులేనా...?

#### గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్రనాయకులు ఎండి రషీద్

కామేపల్లి, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):



తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలు పండగ పూట కూడా పస్తులే ఉండాల్సిన దయనీయస్థితి నెలకొందని గెస్ట్ లెక్చరర్ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రషీద్ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు జీతాలు రాలేదని గత విద్యా సంవత్సరం పని చేసిన మార్చి నెల జీతాలతో పాటు ఈ విద్యా సంవత్సరపు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల జీతాలు విడుదల చేసి దసరా పండుగ వారింట కూడా ఉండాలని అందరితో పాటు వారు కూడా పండుగ చేసుకునేలా సర్కార్ చేయూత నివ్వాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది గెస్ట్ అధ్యాపకులు ఈ ఉద్యోగం మీదనే ఆధారపడి వారి కుటుంబాలను పోషిస్తున్నారని వారు పండుగ పూట పిల్లలకు, తల్లిదండ్రులకు బట్టలు కొనాలన్నా లేదా పండగ పూట ఏదైనా తినాలన్నా కూడా జీతం రాక వారు దేనికి నోచుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.ఎక్కడైనా అప్పు చేయాలనుకున్నా, అప్పు పుట్టని స్థితి నెలకొన్నదని ఇంటర్ విద్య ఉన్నతాధికారులు దయార్ద్ర హృదయంతో గెస్ట్ ఫ్యాకల్టీకి చెందిన 2023 మార్చి, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల జీతాల బడ్జెట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు.

### పేకాట రాయుళ్ళ అరెస్టు

పెనుబల్లి, అక్టోబర్ 12, (ప్రభాతవార్త

మండల పరిధిలోని తాళ్ళపెంట గ్రామ శివారులోని ఓ మామిడి తోటలో గురువారం పేకాట ఆడుతున్న బత్తులపల్లి, కర్రాలపాడు, బ్రహ్మలకుంట పరిసర గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను ఎస్ఐ సూరజ్ తమ సిబ్బందితో పట్టుకుని వారి వద్ద నుండి రూ. 10,110/-ల నగదును పంచుల సమక్షంలో రికవరీ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఏకలవ్య పాఠశాలలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య పాఠశాలలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరుగురు జ్వర పీడితులకు రక్తపూతలు సేకరించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, వైద్యసిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఈనెల 16 నుండి 26 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, వివిధ సబ్జెక్ట్స్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్, సప్లమెంటరీ థియరీ పరీక్షలు ఈనెల 30 నుండి నవంబర్ 6 వరకు ప్రాక్టికల్ పరీక్షలు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో పరీక్షలు జరుగుతున్నాయని, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రంలో పరీక్ష ఫీజు చెల్లించినవారు బుధవారం నుండి హాల్ టికెట్స్ పొంది పరీక్షకి హాజరు కావాలని కోర్డినేటర్ జి.చిన్నా తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పొందుటకు ఈనెల 13న ఆఖరి తేదీ అని అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిహెచ్.నాగేశ్వరరావు తెలిపారు. ఓపెన్ టెన్త్ ఎటువంటి విద్యార్హత లేకపోయిన 14 సంవత్సరాలు నిండి, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రంతో పదోవ తరగతి ప్రవేశం పొందవచ్చని, కేవలం 5 సబ్జెక్ట్‌లతో ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేయవచ్చునని, రెగ్యులర్ ఇంటర్, టెన్త్‌కి ఓపెన్ స్కూల్ ఇచ్చే సర్టిఫికెట్స్‌కి ఎటువంటి తేడా లేదని, రెండు సమానమని ఈ సందర్భంగా తెలిపారు. ఓపెన్ ఇంటర్‌తో జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవచ్చు అని తెలిపారు. పూర్తి వివరాలు కొరకు 9701916240 నెంబర్‌కు సంప్రదించగలరని సూచించారు.

## ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు అప్రెంటీస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్‌లో గల ఆర్‌ఐటీఐ నందు ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులకు జిల్లా పరిధిలో, వివిధ పరిశ్రమలలో అప్రెంటీస్ మేళా, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా (పీఎంఎన్ఏఎం) నిర్వహించడం జరుగుతుందని ఆర్ఐటిఐ ప్రధానాచార్యులు డి. చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులందరూ ముందుగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. అప్రెంటీస్‌షిప్. ఓఆర్‌జీ.ఇన్ నందు వారి పేరు నమోదు చేసుకుని నకలు కాపీని ఒక బయోడెటా ఫామ్‌ను, తమ సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటీస్‌షిప్ మేళాకు హాజరు కావాల్సిందిగా సూచించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేటు ప్రధానాచార్యులు, పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటీస్‌షిప్ ఖాళీల వివరాలతో హాజరవుతారని తెలిపారు కావున ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రభుత్వ ఆర్ఐటిఐ భద్రాచలం కృష్ణసాగర్ ప్రధానాచార్యులు డి.చంద్రమోహన్ తెలియజేశారు.

# తెలంగాణ ఆచరిస్తున్న పథకాలు దేశం అనుసరిస్తుంది

**-అన్ని రంగాల్లో రోల్‌మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం**

**-భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను ఆదరించండి**

**-అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం**

**-ఎమ్మెల్సీ తాత మధు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆచరిస్తున్న పలు సంక్షేమ పథకాలను దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో రోల్‌మోడల్‌గా నిలిచిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమీక్షా సమావేశంలో గురువారం ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావులు ముఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో తాత మధు మాట్లాడుతూ .. ఏజెన్సీలో గిరిజన బిడ్డగా జన్మించి ఉన్నత చదువులు చదువుకుని ఏజెన్సీలోని డాక్టర్ వృత్తి నిర్వర్తిస్తూ ప్రజా సేవ చేస్తూ పేద ప్రజలకు తన వంతు ప్రజాసేవను చేసిన బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును అని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో జన్మించి డాక్టర్ వృత్తిలో ప్రజలకు సేవలందిస్తూ స్థానికంగా ఉంటున్న డా.వెంకట్రావును వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందివ్వాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఎటువంటి మచ్చా లేని నాయకుడని ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్న నాయకుడిగా డా.తెల్లం వెంకట్రావును ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మూడవ సారి విజయం సాధించి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్‌లో ఉన్న సమస్యలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్రం నలుమూలలతో పాటు భద్రాచలం డివిజన్‌లో కూడా అమలు చేసిందని, ఒక్కసారి భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు సుమారు 55 -65 సంవత్సరాల పాటు ఈ ప్రాంతంలో గెలిచి పరిపాలించారని, కాంగ్రెస్ పార్టీ మరొక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలు అడగడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడిగే హక్కు ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇస్తామని ప్రజలను మోసం చేసే హామీలు ప్రకటిస్తున్నారని, పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలలో అట్టి హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. 24 గంటలు కరెంటు ఇస్తామని, కర్ణాటకలో గెలిచి హామీని గాలికి వదిలేశారని ఆయన గుర్తుచేశారు. కేసిఆర్ తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టినప్పుడు మిగతా పార్టీలు ఎద్దేవా చేశాయని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని, నిజంగా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణపై అభిమానం ఉంటే కేసిఆర్ ఉద్యమం చేయకముందు రాష్ట్రాన్ని ఇచ్చి ఉండాలని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రం నుండి విపరీతంగా వలసలు సూరత్, బాంబే, గల్ఫ్ వెళ్ళేవారని, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న హైద్రాబాద్‌లో కేసిఆర్ చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల 27లక్షల మంది వలస కార్మికులు హైద్రాబాద్ వచ్చి పనులు చేసుకుంటున్నారని ఆయన గుర్తుచేశారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించడంలో కేసిఆర్ చొరవ చూపించి నాలుగు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చారని, అందులో అత్యధికంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే పోడు పట్టాలు ఇచ్చి, వారికి రైతు బంధు పథకం వర్తించేలా అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందని, తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, వరిపంటల ఉత్పత్తి, ఐటీ రంగాలలో నెం.1 స్థానాలుగా నిలిచిందని తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి వెళ్ళాలంటే ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**-మీ స్థానికుడిని .. ఒక్క అవకాశం ఇవ్వండి**

**-డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలం డివిజన్‌లోనే పుట్టి పెరిగి స్థానికంగా నివాసం ఉంటున్న నాకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రెండవ సారి బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ఇచ్చి ఆదరించారని, ఈ ప్రాంత ప్రజలు కూడా వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించి ఆదరించాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే భద్రాచలం నియోజకవర్గానికి చేసింది శూన్యమని ఆయన గుర్తుచేశారు. భద్రాచలం డివిజన్ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ రైతాంగానికి త్రిఫేజ్ విద్యుత్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఆయన గుర్తుచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశాన్ని ప్రజలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతో సంప్రదించి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సాగి శ్రీనివాసరాజు, ఎం.డీ.జానిపాషా, కొత్తూరు సీతారామారావు, మట్టా వెంకటేశ్వరరావు, మోతుకూరి శ్రీకాంత్, దామెర్ల శ్రీనివాసరావు, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

**-పార్టీ కండువాను కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ తాత మధు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ తాత మధు సమక్షంలో దుమ్ముగూడెం మండలానికి చెందిన , వివిధ పార్టీలకు చెందిన ప్రజలను గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నడికుడి గ్రామం వద్ద బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాను ఎమ్మెల్సీ తాత మధు, డా.తెల్లం వెంకట్రావులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మట్టా వెంకటేశ్వరరావు, ఎం.డీ జానిపాషా, తునికి కామేష్, కెల్లా శేర్, ఎం.డీ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాలకు సాంస్కృతిక ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ఆడపడుచులంతా సంబురంగా జరుపుకునే వేడుక అని ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు అన్నారు. పాఠశాల ఆవరణలో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పాటలను పాడుతూ ఆనందంగా గడిపారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ సంబురాల్లో పాలుపంచుకోవాలని, పండుగను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.వీరమ్మ, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం.బీ.స్వెదులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పార్వతి, శాంతి, సబిత, లత, హనుమంతు, శ్రీదేవి, సంధ్య, పద్మా, జ్యోతి, రవి, సురేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన అటవీ చట్టం ప్రమాదకరం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

గురువారం భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం సున్నం గంగా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, అధ్యక్షులు బి.రవికుమార్ మాట్లాడుతూ..కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన అటవి చట్టం ప్రమాదకరం అని అన్నారు. పర్యావరణం పేరుతో కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా ఈ నూతన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి తీయకుండా రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని అసలు ఆదివాసీలు అంటేనే ఈ ప్రభుత్వానికి చిన్న చూపు అని వారు విమర్శించారు. గిరిజనులకు గిరిజన బంధు కానీ, గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివాసీలు తరతరాలుగా సాగు చేస్తున్న పోడుగులకు పట్టాలు ఇవ్వాలని, సర్వే చేయని ఆదివాసి సాగు చేస్తున్నవారికి మళ్లీ రీ సర్వే జరిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆదివాసి గ్రామాలకు విద్యా వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదివాసి గ్రామాలకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు, మడివి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కుంజ శ్రీను, సోయం జోగారావు, పాయం నరసింహారావు, తోడం తిరుపతిరావు, కొమరం చంటి, పెనుబలి నానారావు, కుంజ గౌరమ్మ, మడకం గోవింద్, పోడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైన సిటీ స్టైల్‌జిమ్ క్రీడాకారులు



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

ఈ నెల 15వ తేదీన డోర్నకల్‌లో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్‌జిమ్ సెంటర్ నుండి 16మంది క్రీడాకారులు ఉండగా అందులో క్రీడాకారులు, క్రీడాకారిణీలు ఉన్నారని సిటీస్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులు, గాలి రామ్మోహన్‌రావు, మహంతి, వెంకట్‌కృష్ణాజీ, గుగులోతు శోభన్ నాయక్, గుమ్మడి లీల శ్రీనివాస్, మోతుకూరి పవన్, కుంభం భాను ప్రసాద్, అంజిరెడ్డి, ఎండి మధీనా, వెలిశాల మురళి, బెజ్జంకి సాయితేజ, ఎస్ భారతి, వి కాశి, కె కిరణ్, కృష్ణమూర్తి, క్రీడాకారిణీలు మామిడి భుమికా, జక్కా సోనీలు ఉన్నారని తెలిపారు. వీరిలో కొంతమంది కొత్తవాళ్లు ఉండగా మరి కొంతమంది గతంలో పోటీలలో పాల్గొని జిల్లా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో కూడా సత్తా చాటారని జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టె పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎవరైనా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి గురువారం ఒక ప్రకటనల ద్వారా హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని, అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్స్అప్ గ్రూప్స్ మెయింటైన్ చేస్తున్న అడ్మిన్‌లే బాధ్యత వహించాలని, సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన, అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేస్తే, తగిన చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని, ముఖ్యంగా యువత వారి భవిష్యత్తును అనవసర పోస్టల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

## తాతా నర్సమ్మకు భట్టి శ్రద్ధాంజలి



*బోనకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

గార్లపాడు మాజీ సర్పంచ్ తాత వెంకయ్య సతీమణి తాతా నర్సమ్మ దశదిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఈ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి నర్సమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, గోవిందాపురం (ఎల్) సర్పంచ్ ఉమ్మినేని బాబు, కల్యాణపు నాగేశ్వరరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉమ్మినేని రమేష్, మండల కిసాన్ సెల్ నాయకులు నల్లమోతు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రు, సేవాదళ్ మండలాధ్యక్షులు చింతటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతి మృతికి సంతాపం



*బోనకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని చిరునోముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు తల్లి భారతి ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దదశదిన కర్మ కార్యక్రమం జరిగింది. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఖమ్మం ఎంపి క్యాంప్ కార్యాలయం ఇన్‌ఛార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండల నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు తన్నీరు రవి, నామసేవా సమితి నుంచి చీకటి రాంబాబు తదితరులు పాల్గొని భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులు మోదుగుల నాగేశ్వరరావు, మోదుగుల కొండలరావును పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళ సాధికారిత విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు అంగరంగవైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపల్ డా.కే.జాన్‌మిల్టన్, వైస్ ప్రిన్సిపల్ భద్రయ్య బతుకమ్మ పండుగ విశిష్టతను, గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డా.వి.రాఘసుమ,ఆఫీస్ సూపరింటెండెంట్ రేవతి, డా.సమీర, హిమజ, శరణ్య, భవాని, కల్పన, భారతి, పద్మ, శశికళ, పూర్ణిమ, సునీత, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారశాఖ నిర్వహణ అస్తవ్యస్తం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార శాఖ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో దేవస్థానం అధికారులు అంతర్గత విచారణ నిర్వహించినట్లు తెలిసింది. ఇందులో రూ.64వేలు విలువైన సామాగ్రికి సరైన రీతిలో లెక్కలు లేవని గుర్తించినట్లు సమాచారం. ప్రచారశాఖలో శ్రీ సీతారామచంద్ర స్వామి మూర్తులు, శ్రీ రామకోటి ప్రతులు, శాలువాలు, కండువాలతో పాటు ఇతరత్రా సామాగ్రి భక్తులకు అందుబాటులో ఉండాల్సి ఉంది.

## టీయూసీ రిలే నిరాహార దీక్ష విరమణ

*సారపాక, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గత 31రోజులుగా ఐటిసి టిఎన్‌టియూసి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను ఎన్నికల నేపథ్యంలో దీక్షలను విరమించాలని పోలీసులు సూచించడంతో గురువారం నుండి దీక్షలను విరమిస్తామని నిర్వాహకులు తెలిపారు.




## ప్రభుత్వ గుర్తింపు పొందిన మేఘశ్రీ హస్పిటల్

### ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

### వైద్యులు డా.సాయికుమార్, టి.పవన్ కుమార్




*బోనకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

మేఘశ్రీ హాస్పిటల్ వైద్య సేవలు ఇక నుండి బోనకల్ మండల ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మోర్లసత్యనారాయణ కాంప్లెక్స్, మెయిన్ సెంటర్, బోనకల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటామని వైద్యులు సాయికుమార్, పవన్ కుమార్‌లు తెలిపారు. పాముకాటు, పాయిజన్ కేసులు, జ్వరం, (డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్, కోవిడ్), బిపి, షుగర్, థైరాయిడ్, తలనొప్పి, కడుపులో మంట, కిడ్నీ, లివర్ వ్యాధులు, మూత్రంలో మంట, చర్మవ్యాధులు, రక్తహీనత, ఫిట్స్ స్త్రీల సంబంధిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. 7207521328, 8008921927, 9948546429 నెంబర్లలో సంప్రదించ వచ్చున్నారు.

## సమస్య పరిష్కారం



*బోనకల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త*

ఎన్నోఏండ్ల నుంచి ఎదురు చూస్తున్న సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. మండలంలోని తూటికుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల కంచర్ల చెంచయ్య ఇంటి ముందు నుంచి 11 కెవి విద్యుత్ లైన్ ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లుతుంది. అయితే అక్కడ వేసిన స్థంభం ఎత్తు తక్కువ ఎత్తులో ఉండడం వల్ల ఆ ప్రాంతంలో నివసించే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో అనేక మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం చేయలేదు. ఇటీవల సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ ఏఈ ఉమా మహేశ్వరరావు దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లగా ఏఈ వెంటనే స్పందించి సమస్య ఉన్న కంచర్ల చెంచయ్య ఇంటి వద్ద ఎత్తుగా ఉన్న స్థంభం వేయించి ఈ సమస్య పరిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు ఏఈ ఉమా మహేశ్వరరావుకు, వారి సిబ్బందికి సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దసరా సందర్భంగా ఆర్టీసీ లక్కీడ్రా

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీలో ప్రయాణికులకు ఆర్టీసీ లక్కీ డ్రాలో రూ.10వేల నగదును అందజేయనుందని భద్రాచలం డిపో మేనేజర్ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21,22,23,28,29,30 తేదీల్లో ప్రయాణించే వారు తమ ప్రయాణం పూర్తయ్యాక టిక్కెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన డబ్బాల్లో వేయాలని సూచించారు. ఆర్టీసీ లక్కీ డ్రాలో పేరు వచ్చిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.కావున ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# కొత్తగూడెంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

*పాల్వంచ, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని పాల్వంచ పట్టణ అద్యక్షుడు నూకల రంగారావు అన్నారు. నియోజకవర్గంలో వర్గాలు లేవని, అందరం కలిసి కట్టుగా ఉన్నామని కాంగ్రెస్‌పార్టీ గెలుపే తమ లక్ష్యమంటూ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, చావా వీరయ్య చౌదరి, టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు స్పష్టం చేశారు. ఈ మేరకు పాల్వంచలోని తేజ హోటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందని, మా కాంగ్రెస్‌లో వర్గాలు



లేవని, అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో జాలె జానకీరెడినడ, కిషోర్, తూము చౌదరి, నాగేంద్ర త్రిఏవది, అయితా గంగాధర్, చాంద్‌పాషా, పెంకి శ్రీను, కుర్సం రమేష్, బత్తుల వెంకటేశ్వరరావు, లోగాని మురళి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి రామయ్య ప్రసాదాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, కంచర్ల తదితరులు ఉన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



ఎలక్షన్ కోడ్ అమలులోకి రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. వచ్చిపోయే వాహనాలను ఆపి చెక్ చేసి మరీ పంపిస్తున్నారు.

## కొత్తగూడెంలో ఎగ్జిబిషన్ ప్రారంభం

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పాత డిపో సెంటర్‌లోని సూర్యోదయ పబ్లిక్ స్కూల్ వద్ద తాజ్‌మహల్ ఎగ్జిబిషన్‌ను గురువారం నిర్వాహకులు ప్రారంభించారు.



దసరా పండుగ సందర్భంగా ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్లు వారు చెప్పారు. జిల్లా ప్రజలకు అనువైన విధంగా టిక్కెట్లు, ధరలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఏలూరి సాయికుమార్, కోయ భానుశివప్రసాద్, నదివాడ గురుగోపినాథ్, పైడీ రమణ, వైఎస్ రెడ్డి శ్రీవాస్‌లు పాల్గొన్నారు.

## పేపర్ నోటిఫికేషన్ ద్వారా కేర్ టేకర్ ఉద్యోగ భర్తీ చేయాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:*



సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ హాస్టల్‌లో అవసరమైన కేర్ టేకర్ పోస్టును పేపర్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాతనే భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. మహిళా కళాశాలలో కొంతమంది కేర్ టేకర్లను సొంతంగా తమకు తెలిసిన వాళ్లని ఉద్యోగంలో పెట్టించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, అర్హులైన వారికి నియమించాలన్నారు. పది సంవత్సరాలుగా ఒకే లెక్చరర్ చీఫ్ వార్డెన్‌గా ఉండటం నిబంధనలకు విరుద్ధమని, కాలేజీ అటాచ్డ్ హాస్టల్ పర్మీషన్ తీసుకుంటే నెలకు కాలేజీ హాస్టల్ విద్యార్థులకు ప్రతీ నెల మెస్ ఛార్జీలు రూ.1500 ప్రభుత్వం నుంచి పడుతుందని, గత పది సంవత్సరాల నుంచి కాలేజీ అటాచ్ హాస్టల్ పర్మీషన్ తీసుకురమ్మని తాము సింగరేణి సీఎండీ నుంచి లెటర్ తీసుకొస్తే డైరెక్టర్ పా, ఇటు సింగరేణి జీఎం ఎడ్యుకేషన్ పట్టించుకోవడం లేదని అన్నారు. దీనివల్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతోందన్నారు.

## సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం ప్రభుత్వ జూనియర్ కళాశా లలోని చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త జిలకర్ర వెంకటరామ్మూర్తి (చంటి) విద్యార్థులతో మాట్లాడుతూ .. సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం చాలా భిన్నమైందని, అవినీతి నిర్మూలనకు ఎంతో సహాయ పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్తలు క్రాంతి, కిరణ్, పలువురు అధ్యాపకులు, పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం ఎస్సై గణేష్ సిబ్బందితో కలిసి చిన్ననల్లబెల్లి గ్రామ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతుండగా అతనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిన్నెలగూడెం గ్రామానికి చెందిన మడకం రామయ్యగా గుర్తించారు. అతని వద్ద 16 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. పట్టుకున్న నాటుసారాతో పాటు ద్విచక్రవాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు నాటుసారాను కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ధరకు అమ్ముతున్నానని రామయ్య పోలీసులకు తెలిపారు. దీంతో దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తపల్లిలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో దుమ్ముగూడెం - చర్ల జోనల్ స్థాయి ఆశ్రమ పాఠశాలల క్రీడా ఎంపికలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీడీ మణెమ్మ, పీఎంఆర్సీ ఏసీఆర్‌వో రమణయ్య హాజరై పచ్చజెండాను ఊపి క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీ మణెమ్మ మాట్లాడుతూ .. విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, విద్యార్థులు యోగసనాలు, వాకింగ్ చేసినట్లు అయితే ప్రతి విద్యార్థి, ఉల్లాసంగా, ఉత్సాహంగా తయారవుతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మడకం మోతీరు, ఏపీఎస్ హెచ్‌ఎం కారం సర్వేశ్వరరావు, పీఈడీ బట్టా హరికృష్ణ, వివిధ ఆశ్రమ పాఠశాలల పీఈటీలు, పీఈడీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో కిలో గంజాయి పట్టివేత

*జనగామ టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలో వాహనాలు తనిఖీలలోభాగంగా కిలో ఎండుగంజాయిని పట్టుకున్నట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు... జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేబ్రిడ్జిదగ్గర గురువారం బాణాపురంకు వెళ్లే రోడ్డులో ఎస్ఐ ఎం.శ్వేత పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా జనగామనుంచి బాణాపురం వైపుకు వస్తున్న హీరోహోండా బైక్‌పై జనగామ బాణాపురంకు చెందిన బండి సంజయ్ (22) వస్తు పోలీసులను చూసి బైక్‌ను పక్కన ఆపి పారిపోతుండగా వెంబడించిన పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా బైక్ ట్యాంక్‌లో గంజాయి ఉన్నదని తెలుపడంతో బండిసంజయ్‌ని తహసీల్దార్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈసందర్భంగా సంజయ్‌ని విచారించగా జనగామ రైల్వేస్టేషన్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి కొద్దిగా సేవించి మరికొంత గంజాయిని తీసుకెళ్లుతున్నట్లు తెలిపారు. బైక్ ట్యాంక్ కవర్‌లో తనిఖీచేయగా ఒక ప్లాస్టిక్ కవర్‌లో రూ.25వేల విలువైన ఒక కిలో ఎండుగంజాయి టేప్‌తో చుట్టి ఉందని తెలిపారు. పట్టణంలో గంజాయి నిదింతుల గురించి విచారణ జరుగుతున్నదని, మిగతా గంజాయి విక్రయదారులను పట్టుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఎటువంటి మత్తు పదార్థాలకు, గంజాయికి అలవాటు పడకూడదని సీఐ శ్రీనివాస్ సూచించారు.

## సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

*తరిగొప్పుల, అక్టోబరు 12 ప్రభాతవార్త :*

రంగురంగుల పూలు, బతుకమ్మ పాటలు, ఆడపిల్లల నృత్యాలు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆటపాటలతో ఆకట్టుకున్న తీరు మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో గురువారం జరిగింది.

# హెడ్‌కానిస్టేబుల్ శ్రీదేవి దశదిన కర్మలకు హాజరైన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త: గత నెల 30వ తేదీన భద్రాచలంలో బందోబస్తు నిమిత్తం వెళ్లి ప్రమాదశాత్తు కాలువలో జారిపడి మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి దశదిన కర్మకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులతో కలిసి సహపంక్తి విందులో పాల్గొన్నారు. శ్రీదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మరణం జిల్లా పోలీస్ శాఖకు తీరని లోటని, మంచి అధికారిగా పేరు ప్రతిష్టలు సాధించుకున్నారని అన్నారు. దురదృష్టవశాత్తు జరిగిన సంఘటన వల్ల శ్రీదేవిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. శ్రీదేవి కుటుంబానికి పోలీస్‌శాఖ



ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




## పెనగడప పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

చుంచుపల్లి, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



మండలంలోని పెనగడప ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. కాంప్లెక్స్ హెచ్‌ఎం సీత పాల్గొని విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కమలబాయి, ఉపాధ్యాయులు దుర్గ భవాని, శాంతిశ్రీ, సరస్వతి, సూర్యకాంతం, శశికళ, బాలు, మధుసూధన్, ఎస్ఎంసీ చైర్మన్ హైమద్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాల్వంచ, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను తయారు చేసి తీసుకొని వచ్చారు. అనంతరం అందరూ బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు. డీజే పాటలకు స్టెప్పులేశారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, అకడమిక్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. డీన్ నాగేశ్వరరావు, సీ బ్యాచ్ ఇంచార్జి నాగ బాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీ

### - మొత్తం రూ.8.5 లక్షల నగదు స్వాధీనం

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలక్షన్ కోడ్ నిబంధనలో భాగంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగూడెం వసుంధర సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ.3.68 లక్షల నగదును ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో పోలీసులు స్వాధీన పర్చుకున్నారు. అదే విధంగా అశ్వారావుపేటలో



రూ.2.22 లక్షలు, దమ్మ పేటలో రూ.2.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికా రులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో త్రీటౌన్ ఎస్సైలు జీవన్‌రాజు, మొయిను ద్దీన్, విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన జేవీఎస్ చౌదరి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి జేవీఎస్ చౌదరి హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావులు ఉన్నారు.

## ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



11వ తేదీన నిర్వహించిన ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వచ్చే నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 11వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల శంఖారావ సభను అంతకుముందు పాత డిపో నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు నిర్వహించిన రాలయీ ఊహించిన దానికంటే ఎక్కువ విజయవంతం అయిందని, సభ సక్సెస్‌తో వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో గెలుస్తాయనే ధీమా రెట్టింపు అయిందని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు,సాయి, నాగుల రవికుమార్, శరత్, సందెల సందీప్‌లు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు

కొత్తగూడెం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోవు బతుకమ్మ పండుగ సంబురాల్లో భాగంగా రుద్రంపూర్ హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో అతి సంతోషంగా సంప్రదాయ వేషధారణలో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మలు ఆడిపాడారు. అనంతరం బ్యాండ్‌మేళంతో బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకొచ్చి ధన్‌బాద్ చెరువులో నిమజ్జనం చేశారు. జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం బాలాజీ, టీచర్లు లక్ష్మీ, ఆండాలు, చంద్రకళ, రాధ, కృష్ణవేణి, శ్రీదేవి, రజియా సుల్తానా, గణేష్, పీడీ నాగేశ్వరరావు, ఎస్ఎంసీ శ్రీనివాస్, ధీరజ్, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సకినాల సమ్మయ్య, యాకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

జూలూరుపాడు, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ఉన్నందున ముందస్తుగా బతుకమ్మలను పేర్చి కోలాట చప్పుళ్ల నడుమ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. బతుకమ్మ పాటలు పాడారు. జూలూరుపాడు హైస్కూల్, పెండనయల భాగ్యం మెమోరియల్ పాఠశాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, పాఠశాల సిబ్బంది గీత ధరావత్ భాస్కర్, సీతారాములు, విజయలక్ష్మీ, స్వర్ణ, రామిశెట్టి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరి, గురుమూర్తి, ప్రేంకుమార్, ప్రతాప్‌రెడ్డి, శాంతకుమారి, సరోజ, లలిత పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా ముందస్తు దసరా, బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పండుగల్లో అతిపెద్ద బతుకమ్మ పండుగను లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపు కున్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకల్లో భాగంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ మాట్లాడుతూ... మనిషికి, ప్రకృతికి సంబంధించిన పండుగ బతుకమ్మ అని, ఎందుకంటే ప్రకృతి మనిషికి జీవంతో పాటు ఆహ్లాదాన్ని ఇస్తుందని, ఈ పండుగను తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాలతో బతుకమ్మని కొలుచుకోవడం ఆనవాయితీ, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ,ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, సౌజన్యలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

-అత్యంత కీలకం ఎన్నికల విధులు

-పినపాక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆర్వో, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

-తగిన ఆధారాలు లేకుంటే నగదు జప్తు చేస్తాం

- నోడల్ అధికారి,మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12 ః** అందరూ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో పినపాక నియోజకవర్గం ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సిబ్బందికి కేటాయించిన విధులు అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో పాటు ఇతర శాఖ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్



బూత్‌లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, ప్రచారాలపై మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి గట్టి నిఘా పెట్టాలన్నారు. అత్యంత కీలకం ఎన్నికల విధులు అని సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం నోడల్ అధికారి, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఏపీ సరిహద్దులో ఉండడంతో అక్రమంగా నగదు, మద్యం రవాణా చేసే అవకాశాలు న్నాయన్నారు. అందుకే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తక్షణమే ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పినపాక నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో రాజకీయపార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ఉంటే తొలగించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేవారి వద్ద రూ.50వేలు మించి నగదు ఉంటే తగిన ఆధారాలు చూపాలన్నారు. లేదంటే ఆ నగదు జప్తు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల తహాసీల్ధార్లు, ఎంపీడీవోలు, పోలీస్, రెవెనూన, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలు

**చుంచుపల్లి, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**

చుంచుపల్లి మండలంలో అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావాళిని పటిష్టంగా అమలు చేస్తున్నారు. గురువారం జిల్లా ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారి మెరుగు విద్యాలత పర్యటించి పరిశీలించారు. ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్‌లు, వాల్ పోస్టర్లు, రాజకీయ నాయకుల విగ్రహాలు, జెండా దిమ్మెలకు ముసుగులు వేయించారు. వాల్ రైటింగ్‌లను చెరిపివేయించారు. పోస్టర్లు తీయించారు. మండలంలోని నందాతండా, విద్యానగర్‌కాలనీ, బాబూక్యాంప్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప పంచాయతీల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు జర్పుల రవి, బొంతు బాబురావు, వెంకటేశ్వర్లు, హనుమంతు, చెన్నకేశవులు, ఎం.జ్యోతి, సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఓట్ల ప్రాబల్యాన్ని చూపిస్తాం



జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు

**రఘునాథపాలెం అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

ఖమ్మం నియోజకవర్గం లో బుధవారం రఘునాథపాలెం మండలస్థాయిలో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు మాట్లాడుతూ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో మేము మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీయే అధికారంలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాయొక్క ప్రభావం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలో బలంగా నాటుకపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత చాప కింద నీరులా బలంగా నాటుక పోయిందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఉద్యమం రాజకీయ స్థితిగతులను సర్వేలను సైతం మేము మార్చబోతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన సంస్థ మద్దతు ఈసారి బలంగా పనిచేస్తుంది. త్వరలో మా మద్దతును తెలియజేస్తాం. మా జాతీయ అధ్యక్షులు మరియు హైకోర్టు న్యాయవాది అయిన శ్రీ కొంగర అనీల్‌కుమార్ ఆదేశాల మేరకు రెండు మూడు రోజుల్లో కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి మా మద్దతు ఏ రాజకీయ పార్టీకి ఇస్తామని తెలియజేశారు. ఈసారి పూర్తిగా మా మాద్దతుతోనే తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలోకి వస్తుంది. అన్ని నియోజకవర్గాల్లో మా యొక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిటీలు బలంగా ఉన్నవి. ఖమ్మం జిల్లాలో మేము మద్దతు ఇచ్చిన పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యంగా ఖమ్మం, మధిర, వైరా, సత్తుపల్లి, పాలేరు, నియోజకవర్గాల్లో మేము మద్దతు ఇచ్చిన అభ్యర్థులే భారీ మెజారిటీతో గెలుస్తారు. త్వరలో యొక్క జాతీయ అధ్యక్షుడు కొంగర అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంజిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మా యొక్క నిర్ణయం ప్రకటిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు, మహాసేన ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బండారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు అనీల్‌కుమార్‌యాదవ్, మహాసేన టౌన్ అధ్యక్షులు మారపాక పృధ్వీ, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వడకాల ప్రవీణ్, మహాసేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు చిన్ని డేవిడ్, రఘునాథపాలెం మండలం అధ్యక్షులు వెగ్గలం ఇమ్మానుయేల్, ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు రవికిరణ్, పగిడిపల్లి రావూరి పాల్‌చారి, మంద గోపాల్‌రావు, సందీప్ తదితరులు పాల్గోన్నారు.



# ఎన్నికల సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందజేయాలి

- కలెక్టరేట్‌లో మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 12 – ప్రభాతవార్త:**



శాసనసభ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియా కేంద్రం ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార మాధ్యమాలకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కేంద్ర ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో అమలులో ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు ప్రచారానికి సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలు, వాణిజ్య ప్రకటనలు, సిటీ కేబుల్‌లో ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రకటనలు ఇతరత్రా ప్రకటనలకు తప్పనిసరిగా మీడియా సెంటర్ ద్వారా ఫ్రీ సర్టిఫికేషన్ తీసుకోవాలని అన్నారు. మెటీరియల్ ముద్రణలో ప్రచురణకర్త, పేరు, సెల్ నంబర్, ప్రింటింగ్ ప్రెస్ చిరునామాతో మూడు ప్రతులను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీపీఆర్వో శ్రీనివాసరావు, ఎంసీఎంసీ కమిటీ మెంబర్ శ్రీనివాసన్, జునుమాల రమేష్‌లు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్

-ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



నగరంలో 40వ డివిజన్ లో ఆ డివిజన్ ఇంచార్జీ గడ్డి కొప్పుల ఆనందరావు, సిటీ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్బాస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు కాలం చెల్లిన పార్టీలు అని ఎద్దేవా చేశారు. 40వ డివిజన్, తుమ్మల గడ్డ రోడ్‌లో గడప గడపకు వెళ్లి అందరిని కలుసుకొని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలపై నగర అధ్యక్షుడు, టీపీసీసీ మెంబర్ మహమ్మద్ జావిద్ ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు చేయబోయే మేలు గురించి అందరికీ వివరించారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, ఖమ్మం జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు హుస్సేన్, ఖమ్మం రెండో డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ఖమ్మం జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు కొంటి ముక్కల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు







**ఖమ్మం,అక్టోబర్ 12, ప్రభాతవార్త ః**
శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధకిఆరులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేవం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్దవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సంబంద పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు టైం బాండ్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. అన్ని సేషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు ఈవిఎంల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి ముందస్తుగా సమకూర్చుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అధికారులు, ఈవిఎం, తనిఖీ బృందాల కొరకు వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిర్యాదుల విభాగం క్రీయాశీలకంగా పనిచేయానల్నారు. సీ విజిల్ యాప్‌పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటై ఉపయోగంలో లేని 16పాఠశాలల జాబితా తీసుకొని సౌకర్యాల కల్పన విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ నవంబర్ 15న ప్రారంబించి 23లోగా పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డుల ముద్రణ త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. 80సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజన్స్ ఓటర్ల ఓటింగ్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాలు పురోగతిలో ఉన్న పనుల జాబితా సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ విక్రమ్‌సింగ్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**
ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులకు కొత్తగూడెంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం లోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్టిఫి కట్ల పరిశీలనకు జిల్లా నలుమూలల నుంచి కానిసే ్టబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కొనసాగింది. 64 మంది సివిల్ పోలీసులు, 37 మంది ఏఆర్ కానిస్టే బుల్ అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల పరిశీలన చేయిం చుకున్నారు. పోలీసులు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# రెజొనెన్స్ శ్రీనగర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

**ఖమ్మం విద్యా విభాగం,అక్టోబర్ 12, ప్రభాతవార్త ః**
శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆటపాటలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా నిర్వహించారు. ఈ వేడుకలకు ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... భారతదేశంలో ఎక్కడా జరగని అద్భుతమైన పూల పండుగ బతుకమ్మ పండుగ, తెలంగాణ ప్రజలందరూ వారి బతుకమ్మలో భాగంగా కుటుంబమంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ వనాలలోని రంగురంగుల పూలను తెచ్చి బతుకమ్మగా పేర్చి పసుపుమద్దతో గౌరమ్మను చేసి భక్తి శ్రద్దలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ..... తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాలలోని ఆడపడ ుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ,



బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి 9రోజుల పాటు జరుపుకునే పండుగని అన్నారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయ దశమిని జరుపుకంటున్నామంటూ రెజొనెన్స్ శ్రీనగర్ మన సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూనే నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించు టకు చక్కటి ప్రణాళికలను సిద్ధం చేసి ఆచరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఎం ప్రసన్న రావు, ఉపాధ్యాయులు, ఉపాద్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణిలో అంబరాన్ని అంటిన దసరా సంబురాలు



**ఖమ్మం విద్యా విభాగం, అక్టోబర్ 12, ప్రభాతవార్త ః**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో దసరా పండుగ ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. తెలంగాణ సంస్కృతికి ఆచారాలకు త్రివేణి పాఠవాల పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్బంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్ధిని విద్యార్థుల ఉత్సవాలలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల జీవన విధానంలో అంతర్భాగమైన బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు శక్తి ఆరాధనకు చిహ్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జి చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# గాంధీ అంటే అంత చిన్న చూపా

## జిల్లాలో ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయాలి లేదంటే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ హెచ్చరిక

**ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 12 :**
ఖమ్మంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు గాంధీని అవమానిస్తూ మాట్లాడటం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ విమర్శించారు. పార్టీలో గాంధీ సిస్టం లేదు జెండాలు మోసినోడికి ప్రభుత్వ పథకాలు అని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు బిఆర్ఎస్ పక్షాన ఉన్నారని తాతా మధు మాటల్లో స్పష్టమవుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి రావాలని చూస్తుందని సాక్షాత్తు జిల్లా అధ్యక్షుడి మాటల్లోనే తేటతెల్లం అవుతుందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ దీన్ని సీరియస్‌గా పరిగణించి వెంటనే జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులను మార్పులు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ పై తమకి ఎంతో నమ్మకం ఉందని ఎన్నికలు సజావుగా జరగడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తిగా సహకరిస్తామని అన్నారు. జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పని చేసే అధికారులు చాలా మంది ఉన్నారని ఎన్నికల కమిషన్ వెంటనే వారిని బదిలీ చేసి వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఎక్కడ అవినీతి జరిగిన ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బాని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్‌హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజుయాదవ్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వర్రావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు అంజనికుమార్, బచ్చలికూర నాగరాజు, యడవల్లి నాగరాజు, మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 13వ డివిజన్ శ్రీ నగర్ కాలనీ నందు గురువారం రెజొనెన్స్ శ్రీ నగర్ కాలనీ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ, దసరా సంబరాలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై, మాట్లాడుతూ.. అంతరించిపోతున్న సాంప్రదాయ పండుగల గురించి చిన్నారులకు బతుకమ్మ, దసరా పండుగల విశిష్టతను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటపాటలో పాల్గొన్నారు. ముందుగా చిన్నారులకు, తల్లిదండ్రులకు అందరికీ బతుకమ్మ పండుగ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ప్రసన్న పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు సమిష్టిగా కృషిచేయాలి



అశ్వాపురం,అక్టోబర్12,ప్రభాతవార్త.
నవంబర్ 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా సైనికుడిలా పనిచేయాలని ప్రభుత్వవిప్ బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన మండల ప్రజాప్రతినిధుల నాయకుల కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాటా ్లడుతూ కేసీఆర్ హయాంలో రాష్ట్రం అనతికాలంలోనే పురోభివృద్ది సాధించిందని రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.పినపాక నియోజక వర్గాన్ని అన్నిర ంగాలలో అభివృద్ధి చేశానని తెలంగాణాకు కేసీఆర్ శ్రీరామరక్ష అయితే పినపాక నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్షగా పేర్కొన్నారు.కే కసీఆర్ ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధించేందుకు పార్టీ శ్రేణులు నిరంతరాయంగా కృషిచేయాలని, పార్టీ శ్రేణులే నాకు బలం బలగం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, పినపాక మండల సీనియర్ నాయకులు కోలేటి భవానీశంకర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,పార్టీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రవీంద్రలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

అశ్వాపురం,అక్టోబర్12,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినిలు,విద్యార్దినిలు రకరకాల పూలతో బతుకమ్మలను సర్వాంగ సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్, వెంకటేశ్వర్లు,గీత,గౌతమి,జ్యోతి,మమత,గీత,కార్తిక,రామ్‌కుమార్,కల్పన, నాగమణి,రుధా విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

పినపాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త
రాష్ట్ర వ్యాప్తంగా పలువిద్యా సంస్థల్లో ముందుస్తుగా బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. బతుకమ్మ వేడుకల్లో భాగంగా సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థునులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలో సందడి చేశారు. ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో గల ఎక్సలెంట్ భాషా హైస్కూల్‌లో గురువారం బతుకమ్మ ముందస్తు వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి రకరకాల పువ్వులతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ పాటలకు కోలాటం డ్యాన్సులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ల బృందం బతుకమ్మ పాటలతో ఆడి పాడి వేడుకలు సందడిగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలాటాలు, నృత్యం ఆకట్టుకున్నాయి. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పండుగల విశిష్టతల గురించి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమమంలో ఎక్సలెంట్ డైరెక్టర్స్



## ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖామాత్యుడిని కలసిన బీజేపీ నాయకులు

అశ్వాపురం,అక్టోబర్12,ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మణుగూరులో నిర్వహిస్తున్న పార్టీ పినపాక నియోజకవర్గంలోని వివిధ మోర్చాల మరియు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్న ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖామాత్యులు బిఎల్ వర్మకు గురువారం మొండికుంటలో బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రనాయకులు మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి నివాసంలో తేనీటి విందు ఏర్పాటు చేసి,ముఖ్య నాయకులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య,జిల్లా ఇంచార్జ్ రంగరాజు రుక్మారావు,వమబూబాబాద్ పార్లమెంట్ ప్రభారి నూకల వెంకటనారాయణరెడ్డి,మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జి అరుణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాసరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ ఫుల్‌టైమర్ రాజోజుల శ్రీనివాసాచారి,జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,పోలింగ్ బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్,మండల కార్యవర్గసభ్యులు బలబద్ర రామకృష ్ణ,సురకంటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు 56 ప్రత్యేక బస్సు సర్వీసులు

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12 :



మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి హైదరబా ద్‌కు విజయదశమికి 56 ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతు న్నట్లు డిపో మేనేజర్ స్వామి తెలిపారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. ప్రత్యేక బస్సుల్లో ప్రయానించే ప్రయాణికులకు పండుగ సందర్భంగా లక్కిడిప్ ఏర్పాటు చేసిందన్నారు. బస్సు ఎక్కి బహుమంతి పొందవచ్చని అన్నారు. ప్రయాణికులు తమ ప్రయాణం ముగించుకున్న తర్వాత టికెట్ వెనుక భాగంలో అడ్రస్ రాసి ప్రత్యేకంగా ఏర్పాఉ చేసిన బాక్స్‌లో వేయాలన్నారు. రీజియన్‌లో ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులను ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందని, ఎంపికైన వారికి రూ.9900లు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## భళా..చిన్నారులు

**-తెలంగాణ సాంప్రదాయ ఉట్టిపడేలా**

**-ఘనంగా బతుకమ్మ సంబరాలు**

చర్ల, ప్రభాతవార్త :



బుడిబుడి బుడతలు తయారుచేసిన బతుకమ్మలు భళా అనిపించాయి. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ. ఈ బతుకమ్మ సంబరాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. చిన్నారులు పెద్దలు బతుకమ్మలకు పేర్చి గద్దెల వద్ద ఆటపాటలతో కోలాట నృత్యాలతో డబ్బు వాయిద్యాలతో చేసే సంబరాలు అంబరాన్ని అంటుతాయి ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ముందుగానే రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఈ సంబరాల ప్రారంభమయ్యాయి. చిన్నారుల తయారుచేసిన బతుకమ్మలు అలరించాయి. బతుకమ్మలను అన్నింటిని ఒక దగ్గర పేర్చి వాటిచుట్టూ పాటపాడుతూ..కోలాట నృత్యం చేస్తుంటే ఆ దృశ్యం వర్ణాతీతం. ఎల్‌కేజి విద్యార్థిని నుండి పదవ తరగతి విద్యార్థుల వరకు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్మరాజు మాట్లాడుతూ..పాఠశాల వ్యవస్థాపకులు డా,డి.ఎన్ కుమార్‌కి పిల్లలంటే ఎంతో మక్కువ అని మన సాంప్రదాయ పండుగలలో పిల్లలను భాగస్వామ్యం చేసి వారికి తెలియజేయాలని అంటుంటారని అన్నారు. సుమారు రెండు గంటలపాటు పిల్లలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎంవిఎల్ నర్సింహారావు, బి శ్రీనివాస్, కె ప్రదీప్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిన్నెలగూడెం గ్రామంలో వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న జిన్నెలగూడెం గ్రామంలో డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈస ందర్భంగా ప్రజలతో వైద్యాధికారి మాట్లాడుతూ .. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వారినికి రెండు సార్లు డ్రైడేను పాటించాలని, దోమతెరలను తరుచూ వాడాలని పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ వైద్యశిభిరంలో గర్భిణీ స్త్రీలను, జ్వర పీడితులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సుమారు 60 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ వెంకటనర్సింహా, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం భూలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పీ నలంద, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# కేటీఆర్ చెంతకు అసమ్మతి గళం-గులాబీ అసమ్మతి నేతలకు కేటీఆర్ విజ్ఞప్తి

### -సమస్యల పరిష్కారానికి అభయం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు నియోజకవర్గం గులాభీ పార్టీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న అసమ్మతి ముఖ్యమంత్రి దృష్టికి సైతం వెళ్లడం వెంటనే మాట్లాడాలంటూ ఎంపీ కవితకు సీఎం సూచించడంతో అసమ్మతి నేతలను గురువారం మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. మంత్రి కేటీఆర్‌తోపాటు మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ కవిత అసమ్మతి నేతలతో సమావేశమయ్యారు. అసమ్మతికి సంబందించిన విషయాలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న మంత్రి ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసమ్మతి సరికాదని నియోజకవర్గంలో ఇప్పటికే అసమ్మతిపై ప్రజలు చర్చించుకుంటున్న నేపథ్యంలో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అకాశం లేకపోలేదని కేటీఆర్ చెప్పినట్లు సమాచారం. సమస్యలేవైనా ఉంటే తానే స్వయంగా పరిష్కరిస్తానని పార్టీ గెలుపుకోసం కలసి కట్టుగా పనిచేయాలని సూచించినట్లు సమాచారం. ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటం సీఎం కేసీఆర్ సైతం ఇల్లెందులో పర్యటించనున్న నేపథ్యంలో అసమ్మతి గళం వినిపించడం సరికాదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. సీఎం దృష్టిలో సైతం ఇల్లెందు అసమ్మతి నేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఉన్నాయని ఎవ్వరూ భేషజాలాలకు పోకుండా ప్రస్తుతం పార్టీ ప్రతిష్టకోసం వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా ఐక్యంగా కృషిచేయాలని పేర్కొన్నారు. వర్గపోరుతో పార్టీకి వచ్చే ఎన్నికల్లో నష్టం వాటిల్లితే ప్రతిపక్షాలు లాభపడుతాయని కాబట్టి ఆదిశగా ఏ నాయకుడు అడుగులు వేయొద్దని అన్నారు. కేటీఆర్ అభయంతో అసమ్మతి నేతలు పార్టీ గెలుపుకు కృషి చేస్తామని మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఇన్ని రోజులు అసమ్మతి గళాన్ని వినిపించిన నేతలు పార్టీ గెలుపుకు ఏ స్థాయిలో కృషి చేస్తారో వేచి చూడాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# మార్గదర్శినిలో సంబురంగా బతుకమ్మ వేడుకలు

### -విద్యార్థినులను ఆశీర్వదించిన పాఠశాల యాజమాన్యం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*





ఇల్లెందు పట్టణంలో రెండు రోజుల ముందే బతుకమ్మ వేడుకలతో చిన్నరులు సంబురంగా పాల్గొన్నారు. పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ఆఫ్ స్కూల్స్ లో పాఠశాలకు దసరా సెలవులు కావడంతో బతుకమ్మ వేడుకలను నిర్వహిం చారు. వేడుకల సందర్భంగా పాఠశాల యాజమాన్యం పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు విద్యార్థినులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలను తెలియజేసి ఆశీర్వదించారు. డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ పూజాకార్యక్రమాలను నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో బాగంగా విద్యార్థినులు తీరొక్క రంగులతో బతుకమ్మలను ఇంటివద్ద పేర్చుకుని పాఠశాలలకు తీసుకొచ్చారు. తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థినులు దుస్తులను ధరించి ఎంతో సంతోషంగా బతుకమ్మ పాటలను పాడుతూ కోలాటాలతో నృత్యం చేస్తూ రోజంతా సంబురంగా గడిపారు. విద్యార్థినులతో పాటు టీచర్లు సైతం బతుకమ్మ ఆటపాటలతో మునిగితేలారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తోటి స్నేహితులతో కలసి పాఠశాలలో బతుకమ్మ ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓభల్లోజు వెంకన్న, కంది గోపి, కోటి, షాహేదా, విజయశ్రీ పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది: కేంద్ర మంత్రి బిఎల్ వర్మ

*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్12,ప్రబాతవార్త:*



డిశంబర్ 3 తరువాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలన సాగించనున్నట్లు కేంద్ర ఈశాన్యరాష్ట్రల శాఖ మంత్రి బిఎల్ వర్మా అన్నారు.గురువవారం నూతనంగ ప్రారంభించిన ఎన్నికల కర్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోకుటుంబపాలన కొనసాగుతుందన్నారు.బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టే అన్నారు.కేంద్ర ప్రభుత్వం అములు చేస్తున్న సంక్షేమ పథకాలనుతెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా బిజేపిని బదనాం చేస్తుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరకపోయిందన్నారు. తెలంగాణరైతాంగానికి కేంద్రం చేయుత నందిస్తుంటే బిఆర్ఎస్ నిందించటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు.ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన తెలంగాణలో

బిజేపి జెండా ఎగరటం కాయమన్నారు. ఇదిఇలా ఉండగ ప్రెస్ మీట్‌కు ముందుల్లందులో పర్యటించిన అయన మహబుబాద్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆంజనేయఃస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిజేపి మండల ప్రధాన కార్యాదర్శి బట్టు రమేష్ ఇంట్లో ఏర్పాటు చేసిన అల్పా హార విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరంగోవింద్ పెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి,జిల్లా అధ్యక్షుడు నాల్ల సోమసుందర్, రుక్మారావు,నియోజకవర్గ ఇంచార్జీ బాలాగాని గోపీ,వెంకటనారాయణరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బాయ్యా,లక్కినేని సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను విస్మరిస్తే దేశ భవిష్యత్తు అంధకారమే

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్12, ప్రభాతవార్త*

యువతను విస్మరిస్తే దేశ భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని ప్రజాకవి జయరాజు హెచ్చరించారు. గురువారం జిల్లాకేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన 8వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. దేశ సంపద సృష్టిలో యువత శక్తిసామర్థ్యాలు కీలకమైనవన్నారు. దేశంలోని యువతను మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి యువత శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేస్తూ మద్యం, మత్తుపదార్థాల ద్వారా వచ్చిన ఆదాయ వనరులను అభివృద్ధి అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. నేటి విద్యార్థి యువత జాతీయ ఉద్యమ వీరులు భగత్‌సింగ్, ఆజాద్, అల్లూరిల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో ప్రజాపంథ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్, ఎస్.ప్రదీప్, చంద్ర అరుణ, కొత్తపల్లి రవి, అజయ్, ఈశ్వర్, కిషన్, రాకేష్, పైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, ఇరుగు అనిల్ పాల్గొన్నారు.

## అప్రెంటీస్ సర్టిఫికేట్లు పంపిణి



*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్12, ప్రబాతవార్త:*

సింగరేణిలో ఎలక్ట్రీషన్,ఫిట్టర్,వెల్డర్,డిజిల్ మెకానిక్ విభాగాల్లో అప్రెంటీస్ పూర్తి చేసిన వారికి ఏరియా జీఎం జాన్ ఆనంద్ గురువారం సర్టిఫికేట్స్ అందజేశారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో.చూట్టు ప్రక్కల ఉన్న ఐటీఐ పూర్తిచేసిననిరుద్యోగ యువతకు సంస్థలో ఒక సంవత్స రకాలం శిక్షన ఇచ్చామన్నారు.ఈ శిక్షన పొందినవారు స్వయంఉపాధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మల్లయ్య,శ్రీనివాస్, నర్సి ంహరాజు, విజయ్‌శేఖర్, మహేష్, సుధాకర్ పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీఠ



*ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:*

రాన్ను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాళలకు పెద్దపీఠ వేయనుందని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పోలారంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో బాగంగా మండలంలోని పోలారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించరు. ఇల్లెందు నియోజకరవ్గంలో తెరాస పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మలిదశ ఉదమ్యకారులను కేసీఆర్ గాలికి వదిలేవారు



*ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్12, ప్రబాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆస్తులు,ప్రాణాలు,విలువైన కుటంబాలను పోగోటుకోని వీధిపాలైయ్యామని మలిదశ ఉద్యమకారలు ఆవేదన వ్యక్తంచ చేశారు.గురువారం గోవింద్ పెంటర్‌లోని మలిదళ తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఉద్యమనాయకులు మాట్లాడుతూ,ఆనాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటల గురించి నెమరవేసుకుంటు,నేడు అ ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం గురించి చర్చింకున్నారు.తెలంగాణ ద్రోహులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేసి గౌవరవిస్తు ఉద్యమకారులను అవమానిస్తున్నట్లు ఆరోపించారు.ఇప్పటికైన ఆనాటి ఉద్యమకారులనుగుర్తించేందుకు తెలంగాణ ఉద్యమకారుల కమీషన్ ఏర్పాటు చేయాలని,ప్రతే ఉద్యమకారుడికి ఇంటిస్థలం,అ స్థలంలో ఇళ్ళు కట్టుకునేందుకు రూ.10లక్ష,రూ.25వేల ఫెన్సన్,ఉచిత మెడికల్‌కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ ఇల్లందు నియోజకవర్గ అప్పటి టీఆర్ఎస్ అధ్యక్షుడు దేవిలాల్‌నాయక్,ఆత్మకమిటీ ఛైర్మన్ మాజీ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బావ్‌సింగ్,పట్టణ మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి కిష్టయ్య,యువజన పట్టణ మాజీ అధ్యక్షుడు ఆదూరి రవి,సుబ్బారావు.రాజు,పోషం,రాజు,నర్సి ంగ్‌రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

*మరిపెడ, అక్టోబర్12, ప్రభాతవార్త*



రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినందున ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్‌కు లోబడి తమ విధులను నిర్వహించాలని మరిపెడ సిఐ రాజు అన్నారు. గురువారం సిఐ తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయపరమైన సభలు, సమావేశాలు అనుమతి లేకుండా నిర్వహించోద్దన్నారు. మరిపెడ సర్కిల్ పరిధిలోని వివిధ రాజకీయ నాయకుల పార్టీల ఫ్లెక్సీలు, రాతలు తొలగించడం జరుగుతుందని అన్నారు. రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల వరకు ఎలాంటి మైకులు, డిజెలు, ప్రచార రథాలు ఉపయోగించరాదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్నిరాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎస్సైలు పవన్‌కుమార్, ఎం.డి మౌలాన, జీనోత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ సంబరాల కరపత్రాలు ఆవిష్కరణ



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 12, (ప్రభాతవార్త)
విజయ దశమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ అంకమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేస్తున్న బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలంటూ గురువారం కరపత్రాలను గ్రామ పెద్దలచే ఆవిష్కరించారు. ఈ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగానిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్టోబరు 15 నుండి 23 వరకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని, ఆలయప్రాంగణంలో బతుకమ్మ ఆడే మహిళలకు లక్కీడిప్ ద్వారా ప్రతిరోజూ ప్రత్యేక బహుమతులు ఉంటాయని, ఈ అవకాశాన్నిగ్రామంలోని ఆడబిడ్డలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, గ్రామస్తులువనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, గోళ్ళ రేణుక, జమలమ్మ, ఆలయ పూజారి పుల్లయ్య, రాఘవులు, రాంబాబు, లక్ష్మరావు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :
భద్రాచలం పట్టణం స్థానిక త్రివేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించడం నేపథ్యంలో ముందుగానే పాఠశాలో బతుకమ్మ సంబరాలు విద్యార్థులతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దసరా నవరాత్రుల్లో అమ్మవారి యొక్క తొమ్మిది అవతారాలను విద్యార్థినిలకు అలంకరించి ఆ నవరాత్రుల యొక్క విశిష్టతను తెలియజేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయినటువంటి బతుకమ్మలను తయారు చేసి విద్యార్థులతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ..తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులు అందరికి తెలంగాణ సంస్కృతి బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు ముందుగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల అధ్యాపక బృందానికి మరియు సహకరించిన తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమి ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక జనసేనకులుగా అంకబాబు, శ్రీనివాస్‌లు నియామకం

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :
పినపాక నియోజకవర్గ జనసేవకులు కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావులను పినపాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా నియమిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ తాళ్లూరి శ్రీరామ్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్లుగా నియమితులైన కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావులకు పినపాక నియోజకవర్గ జనసేవకుల తరపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొసన అంకబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావులు మాట్లాడుతూ..పార్టీ నాపై ఉంచిన నమ్మకంతో పినపాక నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి నా బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా ఇంచార్జ్ తాళ్లూరి రామ్, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పడాల హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):
తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల మెమోరియల్ హైస్కూల్లో గురువారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా మన రాష్ట్ర పండుగ అయన బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మట్లాడుతూ..బతుకమ్మ, దసరా పండుగల యొక్క వైభవాన్ని వివరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



దమ్మపేట, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న తోట ముత్యాలు చనిపోవడంతో ఆ బాధిత కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయం చేశారు. హాస్టల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజ్జా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన రూ.2,19,600ల నగదు

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సరిహద్దు చెక్‌పోస్టు వద్ద గురువారం వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద రూ.2,19,600ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి వద్ద నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపక పోవడంతో పోలీసులు నగదును సీజ్ చేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 12, (ప్రభాతవార్త)
మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గురువారం నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి, పాల్వంచ డిఎస్పీ వెంకటేశ్వర్లు సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సదుపాయాల గురించి రిటర్నింగ్ అధికారులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలుప్రశాంతంగా జరిగేలా మండల ప్రజలు సహకరించాలని, ఎటువంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా పెంట్లం సెంటర్లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌నుఆయన తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని, అనుమానిత వ్యక్తులనుతనిఖీ చేయాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. ఈయన వెంట ఎస్సై షాహిన, తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఆర్ఐ మధు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## అర్చకులు లక్ష్మినారాయణకు జ్యోతిష్యరత్న



మహబూబాబాద్, అక్టోబర్12, (ప్రభాతవార్త)
మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు లక్ష్మినారాయణ చార్యులకు ఇటీవల హైదరాబాద్‌లో విశ్వశాంతి జ్యోతిష్య విజ్ఞాన కేంద్రం వారు జ్యోతిష్యరత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గురువారం పట్టణ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్నేని వెంకన్నలు ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. ముున్ముందు మరిన్ని అవార్డులు అందుకొని మానుకోట కీర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల జానార్ధన్, కర్పూరపు గోపి, దౌలాగర్ శంకర్ ఉన్నారు.

# అశ్వారావుపేట వార్త



## జోనల్ స్థాయిక్రీడాకారుల ఎంపిక



దమ్మపేటరూరల్,అక్టోబర్ 12 (ప్రభాతవార్త) :
స్థానిక మండల పరిధిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో మూడు మండలాల గిరిజన క్రీడాకారులను గురువారం జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎటిడిఓ చంద్రమోహన్ క్రీడాకారులను ఎంపిక చేశారు. ముందుగా మండలస్థాయి క్రీడాకారులకు క్రీడలను ప్రారంభించారు. అట్టి క్రీడలలో ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులను నవంబర్ 2,3,4, తేదీలలో కిన్నెరసానిలోని ప్రభుత్వ గిరిజన మోడల్ క్రీడా పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారని ఎటిడిఓ తెలిపారు. ఐటిడిఏ జిల్లా స్పోర్ట్ అధికారి బొల్లి గోపాలరావు పర్యవేక్షణలో క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, చెస్, కారమ్స్, టెన్నికాయిట్ క్రీడలను మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మి ప్రారంభించారు. గిరిజన ఉపాధ్యాయులు బి .ధర్మ అధ్యక్షతన జరిగిన ఈ క్రీడా ఎంపికలో పిడి వెంకటేశ్వరరావు, పిఇటి వెంకటేశ్వర్లు, రామారావు, రవి, బాబూరావు, రమేష్ తదితర పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల సంఘం

దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):



కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ను గురువారం కలిసి పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌తో మాట్లాడుతూ కొబ్బరి రైతులకు బిందు సేద్యం పరికరాలు ఇవ్వాలని, ఇతర అంతర్ పంటలకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, తెలంగాణ కొబ్బరి బోర్డు అశ్వారావుపేట, దమ్మపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని, కొబ్బరి రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అమలు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అలపాటి రామ్మోహన్‌రావు, కొక్కెరపాటి పుల్లయ్య, అశ్వారావుపేట ఆయిల్ ఫామ్ రైతు జోనల్ కమిటీ అధ్యక్షులు తుంబూరు మహేశ్వరరెడ్డిలు ఉన్నారు.

## గీతాంజలి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 12, (ప్రభాతవార్త):
స్థానిక మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని గురువారం విద్యార్థులు బతుకమ్మలాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుండి పాఠశాలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గీతాంజలి ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం పాఠశాల ఆవరణలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా అని పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడపగడపకు సంక్షేమ పథకాలు వివరించాలి

**భారీ మెజారిటీ లక్ష్యంగా పని చేయాలి**

**వైరా బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్**

**కారేపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గడపగడపకు కార్యకర్తలు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్‌లాల్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం వైఎస్ఆర్ గార్డెన్ యందు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్ అధ్యక్షతన కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. అనంతరం మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా





అమలు కావట్లేదన్నారు. ఎన్నికలకు సంబంధించి త్వరలో అధినేత కేసీఆర్ కీలకమైన పథకాలు ప్రకటించబోతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం ఒక్కో బూత్‌లో 5గురు సభ్యులు, ముఖ్యమైన నాయకులు ఒక్కొక్కరు 100ఓట్లను నమకూర్చేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. కారేపల్లి మండలం నుంచి అత్యధిక మెజార్టీ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు హనమకొండ, రమేష్, మండల మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌస్‌ఉద్దీన్, లాయర్ శ్రీను, వెంకటేశ్వరస్వామి టెంపుల్ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉన్న వీరేందర్, డొంకెన రవీందర్, లాకావత్ రాము, వికాస్ బూత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాల్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి జైత్రం తండా గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. జైత్రం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారావత్ దేవిలాల్, బిచ్చు తల్లి ఇటీవల ధరావత్ గోమిలి అదే గ్రామానికి చెందిన కేశుత్ రావుజి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, నాయకులు దారావత్ భద్రునాయక్, తారాచంద్, సూర్య, బద్య, నాగులు, మంగిలాల్, నరేస్, గుగులోత్ రమేష్, బన్సీ, అజ్మీరా శంకర్, కోటేష్, మండల్ మీడియా కో ఆర్డినేటర్ పవన్ కళ్యాణ్, రవితేజ, దేవా, రావుజి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కారేపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేడు తెలంగాణ రాష్ట్రంలో 9సంవత్సరాల టీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ పథకాలకు సంబంధించి విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. ఆడపడుచుల పెళ్ళికి రూ. లక్ష పారితోషికంతో పాటు, ఒక తులం బంగారం కూడా పెడతారని తెలిపారు. అనంతరం మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి గృహిణి నెలకు రూ. 2,500లు, గ్యాస్ సిలిండర్ రూ. 500లకే ఇస్తామని, అంతే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. అదే విధంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇంటి జాగాతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లోలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు, నాయకులు అంతా



కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, తెలంగాణలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని ధీమా వ్యక్తం చేశారు.

## పోలంపల్లి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**కారేపల్లి,అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

విద్యార్థులకు దసరా సెలవులు 13వ తేదీ నుండి ప్రారంభమవుతున్న క్రమంలో బతుకమ్మ వేడుకలను మండల పరిధిలోని పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులచే నిర్వహించారు. వివిధ రకాల పూలను సేకరించి విద్యార్థులు బతుకమ్మను పేర్చి ఆట పాటలతో బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరునాయక్ మాట్లాడుతూ.... దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులచే బతుకమ్మ వేడుకలు జరుపుకోన్నారు. వివిధ రకాల పూలమ గురించి తెలుపుతూ విద్యార్థుల లోని సృజనాత్మకతను బయటకు తీశారు. బతుకమ్మ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం దగ్గరలో ఉన్న నీటి కుంటలో పేర్చి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు అజ్మీర వీరునాయక్‌తో పాటు సహ ఉపాధ్యాయులు కె సందర్, అంగన్వాడీ టీచర్ జబ్బ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్**

**కారేపల్లి,అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం ఎర్రబోడు, చీమలపాడు, మాణిక్యారం, గాదెపాడు, చీమలపాడు, బాజు మల్లాయిగూడెం, బోటితండా, పాటిమీదగుంపు, జైత్రాంతండా, రేలకాయలపల్లి గ్రామాలలోని పోలింగ్



కేంద్రాలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో 13పోలింగ్ నిర్వహణ కేంద్రాలను సందర్శించి, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొన్ని పాఠశాలల వద్ద టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పనిచేసే ఎన్నికల అధికారులకు, సిబ్బందికి, ఓటర్లకు మంచినీటి సౌకర్యం కల్పించాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వంకాయల సురేష్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వృత్తి విద్య నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ తుర్కపల్లి మండలం రాంపూర్ నందు వృత్తివిద్య నైపుణ్యాలలో భాగంగా ఇంటర్ షిప్, వృత్తి విద్య నైపుణ్య శిక్షణ కొరకు రెండు విభాగాలు బ్యూటీ అండ్ వెల్నెస్, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ భువనగిరిలో గల మైక్రో కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటర్, లైట్స్ బ్యూటీపార్లర్ నందు పది రోజులు శిక్షణ పొందుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మధు ప్రకాష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాధారణ విద్యతోపాటు వృత్తి విద్యను కూడా క్రమశిక్షణతో అభ్యసించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందాలని విద్యార్థులను కోరుతూ 10రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య బోధకులు సునీత, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై కరపత్రాలతో అవగాహన

**కారేపల్లి,అక్టోబర్ 12, ప్రభాతవార్త :**



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఓటును వినియోగించుకోవాలనే లక్ష్యంలో భాగంగా మండలంలో నోడల్ అధికారి ఎం చంద్రశేఖర్ నేతృత్వంలో విస్తృతంగా ఓటు నమోదుపై గురువారం ప్రచారం చేస్తున్నారు. పంచాయితీ సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే నమోదు చేసుకున్న ఓటరు తమ ఓటర్ ఐడిని, ఎన్నికల్లో ఓటు వేసి పోలింగ్ స్టేషన్ తెలుసుకునేందుకు అవసరమైన యాప్ అందరికి అందుబాటులో ఉందన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటు నమోదు చేసుకోవచ్చని, పేరు, పుట్టిన తేదీ, ఇంటి నెంబరు, ఫోటో మొదలగు వాటిని ఫారం 8ద్వారా సరిచేసుకోవచ్చని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అందరూ ఓటేయాలనే అంశాలతో కూడిన కరపత్రాలను విస్తృతంగా మండలంలో పంపిణీ చేస్తున్నారు.

# విశ్వభారతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో గురువారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినీలు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సందెల రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, బాలకృష్ణ, రాధ, సంతోష్, లావణ్య, శైలజ, రాజేశ్వరి, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఆశీర్వదించండి

**భువనగిరి ప్రభాతవార్త:**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను కోరారు. బీజేపీ మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలిసి బీజేపీ ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్‌రావు, నార్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్త, , రత్నపురం బలరామ్, ఎంగలి లక్ష్మణ్, రామకృష్ణ, మల్లికార్జున్, రాకేష్, కిరణ్, సతీష్, సాయి, హరి మహేందర్, వెంకటేష్, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో కాంగ్రెస్ భారీర్యాలీ -ముగిసిన కొండూరి పాదయాత్ర



**సత్తుపల్లి,అక్టోబర్12, ప్రభాతవార్త:** సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను తెలుసుకునేందుకు ఈనెల 4వ తేదీన

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ప్రారంభించిన పాదయాత్ర నియోజకవర్గం సరిహద్దు తల్లాడ మండలం పినపాక గ్రామం నుండి ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంకల్పపాదయాత్ర తల్లాడ, మిట్టపల్లి, కల్లూరు, నారాయణపురం, పెనుబల్లి, లంకపల్లి, మండాలపాడు, వేంసూరు, కందుకూరు, దుద్దిపూడి,తుంబూరు, గంగారం గ్రామాల మీదుగా సత్తుపల్లికి గురువారం చేరుకుంది. ఈ సందర్బంగా పై గ్రామాలో నిర్వహించిన పాదయాత్రలో కొండూరు సుధాకర్‌కు మహిళలు కోలాట నృత్యాలు, మేళ తాళాలతో పూలతో ఘన స్వాగత పలికారు. కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ఈ ప్రజా సంకల్ప పాదయాత్ర 8రోజుల పాటు 140 కి. మీటర్లు ఆయా గ్రామాలలో దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కో కన్వీనర్, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ తలపెట్టిన ఈ పాదయాత్ర కాంగ్రెస్ ప్రముఖులు, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్, ఖమ్మం మాజీ డిసిసిబి అధ్యక్షులు, మాన్ ఫెస్టో కమిటీ మెంబర్ మువ్వా విజయ్ బాబుల సహాయ సహకారాలతో ఐదు మండలాల్లోని పై గ్రామాల్లో దిగ్విజంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలైన పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీరు, సాగునీరు, కరెంటు కోతలు,నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేని పేదల సమస్యలు పాదయాత్రలో వారి నుండి తెలుసుకున్నారు. పై గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సమస్యలు పరిస్కరిస్తానని కొండూరు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధినేతి సోనియాగాంధీ హైదరాబాదు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 6 గ్యారెంటీ పథకాలు ప్రకటించారని, ఆ పథకాలు సైతం అమలు చేసి తీరుతామని కొండూరు సుధాకర్ పాదయాత్రలో కొండూర ప్రజలకు వివరించారు. ముగింపు పాదయాత్రకు తాళ్లమడ నుండి కొండూరు సుధాకర్‌తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కో కన్వీనర్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసిబి అధ్యక్షులు మువ్వా విజయ్ బాబులు ఓపెన్‌టాప్ జీప్‌పై ప్రజలకు అభివాదం చేస్తూ పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది.పాదయాత్రలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మవతి జ్యోతి రవీంధర్ రెడ్డి, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, బండి గురునాథ రెడ్డి, పిల్లి జీవన్‌బాబు,ఆచంట శ్రీనివాసరావు, నియోజక వర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.




## నారా భువనేశ్వరిని కలిసిన తెలుగు మహిళలు



**సత్తుపల్లి,అక్టోబర్12, ప్రభాతవార్త:** తెలుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆంధ్రా ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టడాన్ని నరిశిస్తూ నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల తెలుగు మహిళా అధ్యక్షులు బొంతు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం రాజమండ్రిలోని నారా భువనేశ్వరిని కలిశారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు కక్షపూరితంగా పెట్టారని, వచ్చే ఎన్నికలో ప్రజలు బుద్ది చెబుతారని, విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన తెలుగు మహిళలు రజని, అనిత, రాజేశ్వరి, సరస్వతి, రమ్య, బొంతు భాస్కర్‌రావు, హరీశ్, రవి తదితరులున్నారు.

## సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రసవ వేదన

**పెనుబల్లి రూరల్, అక్టోబర్ 12,ప్రభాతవార్త:** పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ ప్రసవ వేధనకు గురైంది. పెనుబల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి రజిత నిండు గర్బిణీ కావడంతో బుధవారం ఉదయం 10 గంటలకు పురిటినొప్పులతో ఆస్పత్రిలో చేరగా, అక్కడ పరీక్షలు నిర్వహించిన సాయంత్రం 4న గంటలకు ప్రసవం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. సాయంత్రం 6. గంటలైనా రజితను జనరల్ వార్డు నుండి ప్రసూతి గదికి తరలించకుండా జనరల్ వార్డులోనే ఉంచారు. దీంతో రజిత పురిటినొప్పులతో నరక యాతన అనుభవిస్తున్నా కనీసం సిబ్బంది పర్యవేక్షణ కూడా చేయలేదు. వెంట బంధువులు వైద్య సిబ్బంది దగ్గర మొరపెట్టుకున్నా గర్బిణీ వైపు తిరిగి చూడకపోవడంతో చేసేది ఏమీ లేక పక్కన ఉన్న రజిత బంధవులే జనరల్ వార్డు బెడ్ పైనే పురుడుపోశారు. ఆరోజు విధులలో ఉన్నటువంటి ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రజిత భర్త మరియు బంధువులు వైద్యశాఖ జిల్లా అధికారిని కోరుతున్నారు.

## బిల్లుపాడులో కార్తీక్ దశదిన కర్మ



**తల్లాడ, అక్టోబర్ 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో గురువారం రాయల వెంకటయ్య చిన్న కుమారుడు కార్తీక్ దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సాధన కమిటి అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, సెక్రటరి మేడి బసవయ్య, కోశాధికారి తేలూరి చిన్న ఏసు, జాయింట్ సెక్రటరి బోనాసి శ్రీనివాసరావు, సలహాదారులు కాంపాటి రవి, ఏసన్న, పి. వెంకటేశ్వర్లు, అద్దంకి ప్రసాద్, పాస్టర్ ఇశ్రాయేలు, జై భీమ్, శివ, మహరాజు తదితరులు పాల్గొని కార్తీక్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## లక్ష్య టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



**పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని వియం. బంజర్‌లో గల లక్ష్యా టాలెంట్ స్కూల్లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఎత్తుకుని ఆడి పాడారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం ఈశ్వర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

## సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద రూ. 5.10 లక్షల నగదు సీజ్



**పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త** పెనుబల్లి శివారులోని ఆంధ్రా సరిహద్దు ముత్తగూడెం వద్ద గురువారం సాయంత్రం వియం. బంజర్ పోలీస్‌లు వాహనాల తనిఖీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా నూజివీడు నుంచి నందమూరి రామబ్రహ్మం అనే వ్యక్తి కారులో వీయం. బంజర్ వైపు వస్తుండగా పోలీస్‌లు చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాల్లేకుండా తీసుకువస్తున్న రూ. 5.10 లక్షల నగదును గుర్తించారు. తగిన పత్రాలు చూపించనందున ఆ నగదును సీజ్ చేసి ఉన్నతాధికారులకు సమాచారం పంపినట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

## నర్వనేని పెద్ద అంజయ్యను పరామర్శించిన కూరాకుల



**కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త** మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పోచవరం సొసైటి అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఖమ్మం సహకారం బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం గురువారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటి అధ్యక్షులు పాలెపు రామారావు, కల్లూరు సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు మర్సకట్ల మేరమ్మ, పెద్ద దర్గయ్య, నర్వనేని రవికుమార్, బోలు బాల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 80 వేలు సీజ్



**కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త** కల్లూరులో గల షుగర్ ఫ్యాక్టరీ పరిశ్రమ ఉన్న అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ ఆంధ్రా నుంచి మంగళవారం తెలంగాణ వస్తున్న ఒక వాహనంలో ఆధారాలు లేని రూ. 80,000/-లు సీజ్ చేసినట్లు ఎస్సై రఘు తెలిపారు. ఆధారం లేకుండా రూ. 50 వేలకు పైన ఉంటే తప్పనిసరిగా ఎలాంటి వారైనా నగదును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

## సీపీఎం శ్రేణులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలి...

ఇతర పార్టీలతో ఎన్నికల అవగాహన లేకపోతే పోటికి సీపీఎం సిద్ధం




**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
సీపీఎం శ్రేణులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పిలుపు నిచ్చారు.ఇతర పార్టీలతో ఎన్నికల అవగాహన లేకపోతే పోటికి సీపీఎం సిద్ధం అని స్పష్టం చేశారు.కామేపల్లి మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఏర్పుల శాంతయ్య అధ్యక్షతన గురువారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.నవంబర్ 30న జరిగే ఎన్నికలకు సీపీఎం శ్రేణులు సిద్దంగా ఉండాలని అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో వామపక్ష పార్టీలకు ఆదరణ ఉందని అన్నారు.గెలుపు ఓటములను నిర్ణయించే శక్తి సీపీఎంకు ఉందని అనేక ప్రజాసంఘాలు, వ్యక్తులు, శక్తులు సీపీఎం పోటీ చేయాలని కోరుకుంటున్న పరిస్దితి ఉందన్నారు.ఇల్లందు నియోజకవర్గం ప్రజల్లో స్దిరమైన రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారికి ఓటు వేయాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి,మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, రాయల సత్యనారాయణ, ఉస్సేన్, నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహాశీల్దార్‌ను కలిసిన సర్పంచ



**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
కామేపల్లి తహాశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ సుధాకర్‌ను కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్యలు గురువారం మర్యాదపూరక్వంగా స్దానిక తహాశీల్దార్ కార్యాలయంలో కలిశారు.ఈ సందర్బంగా తహాశీల్దార్‌కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## టేకులతండాలో బతుకమ్మ సంబురాలు



**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలను గురువారం కోలాహాలంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్దినీ విద్యార్థులు ప్రకృతి పూలతో బతుకమ్మలను తయారు చేసి అందంగా పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆనందాన్ని పంచుకున్నారు.శుక్రవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు రావడంతో విద్యార్ధులు ముందుగానే కోలాహాలంగా, వైభవంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజా,సహోపాధ్యాయులు సపావట్ కిషన్ సారధ్యంలో విద్యార్ధులు అంబరాన్ని అంటే విధంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భారతి,కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యస్దాపనకు బీఎస్పీని గెలిపించండి



**ముదిగొండ,అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్య స్దాపన కోసం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలోని బీఎస్పీ గెలిపించాలని మధిర నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జీ చెరుకుపల్లి శారద గురువారం పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న 80శాతం బహుజనులు ఒక్కతాటిపై రావాల్సిన అవసరం ఆసన్నమైందని మధిరలో ఏనుగు గుర్తుకు ఓటు వేసి నీల్ జెండాను గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న సంపద పాలకులు, అగ్రవర్ణాల చేతిలో ఉందని వనరులు ఉన్న పల్లెల్లో సమస్యలు తాండవిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అభివృద్ధి, సంక్షేమం కుంటు పడిందన్నారు. బహుజనులు తమ రాజ్యాన్ని స్దాపించాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జీ పీసీ వీరాస్వామి, ఉమ్మడి జిల్లా బీఎస్పీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మట్టె గురుమూర్తి, బీఎస్సీ మండల నాయకులు రాయబారపు విక్రమ్, పల్లెపొంగు మాధవరావు, సూరేపల్లి మాధవరావు, ఖరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు



**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబురాలను విద్యార్దినీ విద్యార్థులు గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తంగేడు పూలతో పాటు రకరకాల పూలను తెచ్చి అందంగా బతుకమ్మలను అలంకరించారు.బతుకమ్మ పాటలతో బాలికలు చప్పట్లు కొడుతూ కోలాటం ఆడుతూ ఆనందంగా జరుపుకున్నారు.విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, ఉపాధ్యాయినీలు ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన భట్టు నాగేశ్వరావు అన్నారు.నియోజకవర్గ స్దాయి గిరిజన సమ్మేళనం జిల్లా అధ్యక్షులు సోమసుందర్ పర్యవేక్షణలో అసెంబ్లీ కన్వీనర్ బాలగని గోపికృష్ణ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జీ రుక్మారావు సారథ్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిధిగా కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ పాల్గొని భారతీయ జనతా పార్టీ గిరిజన సమాజానికి సమ్మక్క సారక్క సెంట్రల్ యూనివర్సిటీ మాత్రమే కాకుండా ఎన్నో పథకాలను అందించిందని ఈ నేపధ్యంలోనే భారతీయ జనతా పార్టీకి ఓటేసి గెలిపించాలని అన్నారు.అనంతరం ఇల్లందు నియోజకవర్గం బరిలో ఉన్న అభ్యర్ది భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించిందన్నారు.రూ.9లక్షలు 26వేల కోట్లకు పైగా అనేక పథకాలను ప్రకటించిందన్నారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల మౌళిక సదుపాయాలకు పెద్దపీట వేసిందన్నారు.గ్రామీణ రహదారులు మొదలుకొని స్మార్ట్ సీటీస్ మిషన్ ద్వారా వరంగల్, కరీంనగర్ పట్టణాలలో రూ.250కోట్లు ఖర్చు చేసిందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ.833కోట్లు తెలంగాణ రాష్ట్రానికి కానుక ఇచ్చిన ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నో కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీ ప్రజలకు సేవలు అందించిందన్నారు.ప్రజలు ఈసారి రాజ్యాధికారమే లక్ష్యంగా ఇల్లందు గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా విజయదుంధుబి మోగించాలని అందుకు అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు.తొలుత ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి భట్టు వెంకన్న, ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఊకే అభయ మురళి,రాజత్ కోరి లాలునాయక్ పాల్గొన్నారు.




## 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
ప్రసు_త వర్షాభావ పరిస్దితుల వలన పంటలను కాపాడుకోవడానికి కరెంట్ మోటార్‌లకు అవసరమైన విద్యుత్‌ను 24 గంటలపాటు సరఫరా చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం మంద్రాజుపల్లి గ్రామం నందు సిపిఎం బోదులబండ జోన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ కరెంట్ మోటార్‌ల పైన రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని ఆయన అన్నారు. నాణ్యమైన కరెంట్‌ను ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు విఫలమైనారని ఆయన విమర్శించారు. రోజుకు కనీసం నాలుగు, అయిదు గంటలు కూడా కరెంట్ సరఫరా చేయడం లేదని ఆయన చెప్పారు. లోవోల్టేజీ కరెంట్ వలన మోటార్‌లు నడవటం లేదని ఆయన అన్నారు. ఒక్క మోటార్ నడిస్తే రెండో మోటార్ ఆఫ్ చేయాల్సి వస్తోందని ఆయన అన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకుని నాణ్యమైన విద్యుత్‌నుకనీసం 12 గంటలైనా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జోన్ కన్వీనర్ కట్టెకోల వెంకటేశ్వర్లు, మండల నాయకులు బలుసు హనుమంతరావు, పెద్దిరాజు నర్సయ్య, పచ్చిపాల వెంకటేశ్వర్లు, చింతలపాటి భాస్కర్, కొలికపొంగు వెంకటనర్సు, వెంకన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు విజయవంతం



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**
ప్రపంచ దృషి_ట దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఖమ్మంకు చెందిన శరత్ మాక్సీ విజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షా శిభిరం విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంను స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి ప్రారంభించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జువాలజీ ఆధ్వర్యంలో విద్యార్దులకు కంటి వైద్య పరీక్షలు చేసారు. విద్యార్దులకు కంటి చూపు ప్రాధాన్యత, చక్కని దృష్టి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను శరత్ మాక్సీ విజన్ వైద్య సిబ్బంది వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు బి.కవిత, సిహెచ్ శ్రీనివాస్, ఎం.మాధవి, ఆర్.కోటమ్మ, పిఅనిత, కే.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, జానకిరామారావు, ఉపేందర్, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని పార్టీలు తూచా తప్పక పాటించాలి

**- ఫిర్యాదులు చేసేందుకు 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు తూచా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నూతనంగా ఓటు హక్కు నమోదు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగించుకునే సౌలభ్యత, ఓటరు స్లిప్పులు పంపిణీ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 31వ తేదీ వరకు ఓటుహక్కు నమోదుకు అవకాశం ఉన్నందున అర్హులను ఓటుహక్కు నమోదుకు చరనయలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు నిష్పక్ష పాతంగా, నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్వహించడంలో ఫిర్యాదులు చేసేందుకు 24 గంటలు పనిచేసే విధంగా 1950 కంట్రోల్ నంబర్, సీ విజిల్ యాప్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వచ్చిన ఫిర్యాదులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రూ.50 వేలకు మించి నగదు, విలువైన వస్తువులతో రవాణా చేయునప్పుడు ఆధారాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సరైన ఆధారాలు చూపకపోతే సీజ్ చేస్తామని అన్నారు. ముగ్గురు అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సు మేరకు పట్టుబడిన నగదు, వస్తువులను విడుదల చేస్తామని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల స్థలాల్లో ప్రచార సామాగ్రి ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతి పత్రం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు దారా ప్రసాద్, డీటీ రంగాప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ప్రభాకర్‌రావు, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీఆర్ఎస్ నుంచి షేక్ అన్వర్, సీపీఐ నుంచి వై.శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ నుంచి అన్నవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి

**- పినపాక నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12 :**

ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని స్నేహ గార్డెన్స్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈఎన్నికల్లో భాగంగా ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న, ప్రవేశపెట్టనున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీదే విజయం అని, గోల్కొండ కోటపై కాషాయం జెండా ఎగరవేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఉషారాణి, రంగరాజు రుక్మారావు, నూకల వెంకటనారాయణరెడ్డి, ముసుకు శ్రీనివాసరెడ్డి, పున్నం భిక్షపతి, జంపన సీతారామారాజు, జాడి దేవేందర్‌కుమార్, సీతారాంనాయక్, ఈసాల వెంకటేశ్వర్లు, చిర్ర సరస్వతి, ముత్యాల వెంకటేశ్వర్లు లింగపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాత మధు నోరు అదుపులో పెట్టుకో..

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు గాంధీని అవమానిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ విమర్శించారు. పార్టీలో గాంధీ సిస్టం లేదు, జెండాలు మోసినోడికి ప్రభుత్వ పథకాలు అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పక్షాన ఉన్నారని తాతా మధు మాటల్లో స్పష్టమవుతుందని తెలిపారు. ఎలక్షన్ కమీషన్ దీన్ని సీరియస్‌గా పరిగణించి వెంటనే జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులను మార్పులు చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఎలక్షన్ కమీషన్‌పై తమకి ఎంతో నమ్మకం ఉందని, ఎన్నికలు సజావుగా జరగడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తిగా సహకరిస్తామన్నారు. జిల్లాలో ఉన్న అధికారులు అంతా పువ్వాడ అజయ్ ఏరి కోరి తెచ్చుకున్న అధికారులే అని వారందరినీ బదిలీ చేయాలని కోరారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఎక్కడ అవినీతి జరిగిన ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# 'హస్తం'లో మొదలైన వర్గపోరు



**- తొలి సమావేశంలోనే కొట్లాడుతున్న నాయకులు, కార్యకర్తలు**

**- కాంగ్రెస్‌లో బయటపడ్డ గ్రూపులు**

**పాల్వంచ, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలో ఎలాగైనా ఈసారి జరిగే ఎన్నికల్లో విజయం సాధించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు పాల్వంచలో గురువారం నాడు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత జరిగిన తొలి సమావేశం సాక్షిగా పార్టీలో ఉన్న గ్రూపులు బయటపడ్డాయి... వర్గపోరు చిలికి చిలికి గాలివానలా మారేలా గొడవ తారాస్థాయికి చేరుకుంది. "ఆలూ లేదు... చూలు లేదు... కొడుకుపేరు సోమలింగం" అన్నట్లుగా నాయకులు, కార్యకర్తల తీరు ఉందంటూ పలువురు ఈ విషయం గురించి తెలిసిన వారు కామెంట్స్ చేస్తున్నారు. పార్టీని గెలిపించడం ఏంటో కానీ వీరంతా కొట్టుకుచచ్చేలా ఉన్నారంటూ చెప్పుకుంటున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాలుగు గ్రూపులు ఎడవల్లి కృష్ణ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములుకు చెందిన అనుచరులు సమావేశంలో పాల్గొనగా వారి మధ్య బేధాభిప్రాయాలు వచ్చాయి. మూకుమ్మడిగా సమావేశం ఏర్పాటు చేసినా కానీ వారిలో సఖ్యత లేదనే విషయం ఒక్కసారిగా బయటపడ్డది. వర్గ బేధాలతో కొట్లాటలకు దారితీసే పరిస్థితి ఏర్పడింది...

**- ఇప్పుడు వచ్చినవాళ్లు ఇలా చేయడం సరికాదు : పి.శ్రీనివాసరావు, పాల్వంచ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్**

పది సంవత్సరాలుగా పాల్వంచ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నాను. ఇప్పుడు పార్టీలో చేరిన వారు క్యాడర్ ప్రకారం స్టేజిపైకి ఎక్కి మాట్లాడటం ఏంటి... సీనియర్ నాయకులను పరిచయం ఎందుకు చేయలేదు. వీళ్ల కంటే మాకు మాట్లాడటం రాదా. మేం పార్టీ కోసం పనిచేస్తే ఇప్పుడొచ్చిన వారు హుకుం చలాయించడం ఏంటి. ఇది సరికాదు. చాలా మంది సీనియర్ నాయకులు తమను వేదికపై ఆహ్వానించలేదని నిరసన తెలిపారు. మమ్మల్ని ఇతర పార్టీల నాయకులు ఆఫర్లు ఇచ్చినా కానీ హస్తం పార్టీని విడిచిపోలేదు. ఎవరి కమ్యూనిటీ ప్రకారం వారే ఉంటున్నారు. గ్రూపిజం ఎక్కువైంది. ఇవన్నీ సంఘటనలు చూసి మేమంతా గట్టిగా ఫైర్ అయ్యాం. మాట్లాడే దమ్ముంది... పోట్లాడే దమ్ముంది... ఇప్పుడు పార్టీలో చేరిన వారికి ఏం పదవులు ఉన్నాయో చెప్పండి... చేరిన వారు తమకు తాముగా పదవులు క్రియేట్ చేసుకొని ఇప్పుడు మేం రాష్ట్ర, జిల్లా నాయకులమని చెలామణి కావడం సరికాదు.

# సీజ్ చేసిన నగదు, తదితర అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 12 - ప్రభాతవార్త:**



సీజ్ చేసిన నగదు తదితర అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయం నుంచి పోలీస్, ఆబ్కారీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి పర్యవేక్షన నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతీ రోజు ఉదయం 9 గంటల వరకు నివేదికలు అందజేయాలని అన్నారు. ఎన్నికల సంఘానికి ప్రతీ రోజు సీజ్ చేయబడిన ప్రాపర్టీలపై నివేదికలు అందజేయాల్సి ఉందని, నివేదికలు పంపడంలో జాప్యం చేయొద్దని అన్నారు. సీజ్ చేయబడిన ప్రాపర్టీలకు సంబంధించి జారీ చేసిన ప్రొఫార్మాలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. సీజ్ చేయబడిన నగదు విడుదలకు డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ట్రెజరీ అధికారి దుర్గాంబలతో కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పానవరు. సీజ్ చేసిన నగదు కోసం జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు (9100115679)కు తగు ఆధారాలతో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.